జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

✆ సంప్రదించవలసిన నెంబర్లు

9440231967


కృష్ణ | ఆదివారం 26 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :193 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం విశేషం: తొలి ఏకాదశి, తొలుతేరుపు అదనధ సూర్యోదయం: 5:37 । సూర్యాస్తమయం: 6:30 చంద్రోదయం: 3:15 । చంద్రాస్తమయం: 2:35 తిథి: శుద్ధ ఏకాదశి ఉ. 11:41 వరకు, తదుపరి ద్వాదశి నక్షత్రం: అనురాధ ఉ. 5:54 వరకు, తదుపరి జ్యేష్ఠ యోగం: బ్రహ్మం రా. 11:04 వరకు, తదుపరి ఇంద్రం కరణం: భద్ర ఉ. 11:41 వరకు, తదుపరి బవ రా. 12:40 వరకు, తదుపరి బాలువ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


‘విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం’.. తీవ్రంగా బాధపడ్డా: ధర్మేంద్ర

నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగంతో అనుబంధం

నైతిక బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి

# దిగొచ్చిన కేంద్రం



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు.

2



## ‘మేం సాధించాం ఇది విద్యార్థుల విజయం’

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సీజేపీ హర్షం

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు

ప్రజాస్వామ్యం విజయమంటూ విపక్షాల స్పందన

2

## ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా

విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో ఇది తొలి అడుగు

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను స్వాగతించిన రాహుల్‌గాంధీ

దేశవ్యాప్తంగా విద్యార్థుల పోరాటం చూసి గర్విస్తున్నామని వెల్లడి



2



## ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించేవారిని ఉపేక్షించబోం

స్మగ్లర్లతో చేతులు కలిపిన ఫారెస్ట్ అధికారి.. పవన్ కల్యాణ్ సీరియస్

కడప జిల్లాలో రూ.1.5 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగల స్వాధీనం

స్మగ్లర్లకు సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరెస్ట్

అధికారి పాత్రపై లోతైన విచారణకు ఉప ముఖ్యమంత్రి ఆదేశం

ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటుకు సూచన

# ఆగస్టు నుంచి సంజీవని



అమరావతి


- సద్వినియోగం చేసుకోండి: సీఎం చంద్రబాబు
- ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్
- వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని హామీ
- గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శ
- పరదాలు కట్టకుండా ప్రజల మధ్యకు వస్తున్నానన్న చంద్రబాబు

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ‘సంజీవని’ పథకాన్ని ఆగస్టు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. “మీ ఆరోగ్యం.. మీ బాధ్యత” అని ప్రజలకు పిలుపునిచ్చిన ఆయన, ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన ‘సంజీవని’ కార్యక్రమం బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఆధునిక సాంకేతికతను జోడించి రూపొందించిన ఈ ప్రాజెక్టు విశిష్టతలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. విద్య, వైద్యంపైనే ప్రతి కుటుంబం అధికంగా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో, ప్రజల ఆరోగ్య - మిగతా3లో



## విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే

- ఆందోళనను విరమించిన సీజేపీ
- విద్యార్థులపై క్రమంగా కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వం
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
- చర్చలు సఫలంతో ఆందోళన విరమించాలని సీజేపీ నిర్ణయం



## వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం!

- ప్రజా పరీక్షల బిల్లుకు మరింత పదును
- ఇకపై పేపర్ లీకైతే 10 ఏళ్ల జైలు, రూ.50 లక్షల జరిమానా!
- ప్రశ్నా పత్రాల లీక్, పరీక్షల్లో అక్రమ పద్ధతులు, మోసాలకు పాల్పడిన వారికి ఐదేళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలుశిక్ష
- సర్వీస్ ప్రొవైడర్లపై జరిమానాను రూ. కోటి నుంచి రూ.5 కోట్లకు పెంపు

## జవాబుదారీతనానికి నిదర్శనం

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై జగన్ స్పందన

నీట్ లీకేజీపై కేంద్ర మంత్రి రాజీనామా చేశారని జగన్ వ్యాఖ్య

డీఎస్సీ అక్రమాలకు బాధ్యతగా లోకేశ్ కూడా వైదొలగాలని డిమాండ్

ఎన్డీఏ ప్రమాణాలను ఏపీలోనూ పాటించాలని సూచన

కొడుకును కాపాడుకుంటారా అంటూ సీఎంకు జగన్ ప్రశ్న



# సీజేపీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం



నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకల కు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగు తున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు. గత పది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. దేశ యువత గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకోకుండా చూడాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ చదువుపైనే దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. నీట్ వివాదాన్ని కొన్ని శక్తులు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. దేశ ఐక్యత, యువత భవిష్యత్తు కాపాడటం అందరి బాధ్యత అని తన రాజీనామా లేఖలో వివరించారు.

తన రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ విద్యా రంగంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలతో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బలమైన దేశానికి బలమైన విద్యా వ్యవస్థ పునాది అని తాను ఎప్పుడూ నమ్ముతానని చెప్పారు. నీట్ యూజీ పరీక్షలో అక్రమాలు బయటపడిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించిందని ప్రధాన్ తెలిపారు. దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, పరీక్షను రద్దు చేయడం, తిరిగి పరీక్ష నిర్వహణకు తేదీ ప్రకటించడం వంటి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

**'లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యం'**

నీట్ పరీక్షకు హాజరైన లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. పరీక్ష వివాదం కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి నష్టపోకూడదనే ఉద్దేశంతో పనిచేశానని తెలిపారు. నీట్ ఫలితాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పలువురు విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించారని చెప్పారు. అయితే కొందరు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

**పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు**

దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. పేపర్ లీక్‌లను నియంత్రించేందుకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. ఇటీవల నీట్ వ్యవహారంపై దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఢిల్లీ జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో ఆందోళనలు కొనసాగాయి. విద్యార్థుల న్యాయం కోసం వివిధ సంఘాలు కూడా ఉద్యమించాయి.

**'వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్'**

నీట్ పరీక్ష నిర్వహణలో మార్పులు తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్షను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించే అంశంపై చర్యలు తీసుకుంటున్నట్లు ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. పరీక్షా విధానంలో పారదర్శకత పెంచడం, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపడుతున్నట్లు చెప్పారు. రాజీనామా లేఖలో ప్రధాని నరేంద్ర మోదీకి ధర్మేంద్ర ప్రధాన్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు చెప్పారు. దేశ సేవ తన జీవితంలో అత్యంత ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు.

# ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా



కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వాగతించారు. ప్రధాన్ రాజీనామాతో దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో తొలి అడుగు పడిందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు చేసిన పోరాటాన్ని చూసి గర్విస్తున్నామని అన్నారు. వీధుల్లోకి వచ్చి పోరాడిన యువతకు, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. కేంద్ర మంత్రి ప్రధాన్ రాజీనామా చేసినప్పటికీ, మరో రెండు డిమాండ్ మిగిలే ఉన్నాయని రాహుల్ అన్నారు. విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని, నిరసనకారులపై జరిగిన లాఠీఛార్జ్‌పై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు సమయం అసన్నమైందని రాహుల్‌గాంధీ అన్నారు.

"ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశ విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో కీలక ముందడుగు. ప్రజాస్వామ్యం, దేశ భవిష్యత్తు, రాజ్యాంగ పరిరక్షణ కోసం వీధుల్లోకి వచ్చి పోరాడిన ప్రతి విద్యార్థికి నా అభినందనలు. మిమ్మల్ని చూస్తుంటే నాకు ఎంతో గర్వంగా ఉంది. కేంద్రం చేతిలో దాడులు, అణచివేతకు గురవుతున్న రైతులు, కార్మికులు, పేదలు- ఇలా సమాజంలోని ప్రతి వర్గానికి ఇదొక సంకేతం. ఎదిరించి నిలబడటంలోనే ధైర్యం, విజ్ఞత ఉన్నాయి . భయపడకండి, ఈ ప్రభుత్వాన్ని సాగనంపుదాం. ఇంకా రెండు డిమాండ్లు నెరవేర్చాల్సి ఉంది. మొదటిది : విద్యార్థుల వైపు వేలు లెవనెత్తి, వారిని కొట్టిన ప్రతి ఒక్కరినీ బాధ్యులను చేయాలి. రెండోది : కనీస గౌరవంతో విద్యార్థులకు ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి."

**మోదీ ప్రభుత్వానికి మేలుకొలుపు**

ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సంక్షోభంలో ఉందని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో నిరుద్యోగం సంక్షోభస్థాయికి చేరిందని పేర్కొన్నారు. ఒక దేశాన్ని, వ్యవస్థలను నడిపే తీరు ఇది కాదని విమర్శించారు. దేశంలో విద్యా వ్యవస్థ, మీడియా, సమాఖ్య వ్యవస్థలు గాడితప్పాయన్నారు. విద్యార్థుల ఆందోళనలు దేశంలో ఉన్న తీవ్రమైన సంక్షోభానికి నిదర్శనమని, మోదీ ప్రభుత్వానికి ఇది ఒక మేలుకొలుపు అని పేర్కొన్నారు. ఈ సంక్షోభాలను పరిష్కరించే వరకు కాంగ్రెస్ ఆందోళన కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులపై జరిపిన అణిచివేతను సోమవారం పార్లమెంటులో ప్రశ్నిస్తామని అన్నారు. విద్యార్థులపై జరిగిన దాడులకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యుడని ఆరోపించారు. అమిత్ షా వైఖరిని పార్లమెంటులో ప్రశ్నిస్తామని రాహుల్ స్పష్టం చేశారు.

**విద్యావ్యవస్థలోకి ఆర్‌ఎస్‌ఎస్**

"మన దేశ విద్యావ్యవస్థ గొప్పదని ప్రపంచమంతా పేరుంది. కానీ దీనిని క్రమంగా ప్రైవేటీకరణ చేస్తున్నారు. నిరుద్యోగం పెరగడంతో యువత ఆగ్రహంతో ఉన్నారు. అందుకే విద్యావ్యవస్థ ప్రక్షాళన జరగాలని యువత కోరుకుంటున్నారు. కానీ మన విద్యావ్యవస్థను ఆర్‌ఎస్‌ఎస్ ప్రభావితం చేస్తోంది. విద్యా వ్యవస్థలోకి ఆర్‌ఎస్‌ఎస్ దొడ్డిదారిన చొరబడి, చెరబట్టింది. అందుకే దేశ విద్యావ్యవస్థను ఆర్‌ఎస్‌ఎస్ కబంధహస్తాల నుంచి విముక్తం చేయాల్సిన అవసరం ఉంది. తాజాగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం, వీరి డిమాండ్లకు కేంద్రం ఒప్పుకోవడం అనేది విద్యార్థుల సాధించిన ఘనవిజయం" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**యువత దెబ్బకు కదిలిన అధికార పీఠం!**

బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికార పీఠాన్ని యువత కదిలించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. విద్యావ్యవస్థను సరిదిద్దాలని కోరుతూ వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత చివరకు విజయం సాధించారని కొనియాడారు. ఈ అవినీతి ప్రభుత్వం కారణంగా తమ బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులకు ఇది గొప్ప ఊరట అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ యువతరానికి క్షమాపణలు చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు.

**మా డిమాండ్లకు లిఖితపూర్వక హామీ ఇవ్వాల్సిందే!**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) శనివారం కీలక వ్యాఖ్యలు చేసింది. తమ మూడు డిమాండ్లను తీరుస్తామని లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే ఈ రోజు సాయంత్రం 6 గంటలకు కొవ్వొత్తుల ప్రదర్శన (క్యాండిల్ మార్చ్) నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఆ మూడు డిమాండ్లు ఏమిటంటే, 1. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం (ఇది పూర్తయ్యింది.) 2. బలవన్మరణానికి పాల్పడిన నీట్ అభ్యర్థుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం చెల్లించాలి. 3. నిరసనకారులపై నమోదైన ఎఫ్?ఐఆర్?లు తక్షణం ఉపసంహరించుకోవాలి. ఈ మూడు డిమాండ్లను తీరుస్తామని లిఖితపూర్వకంగా అంగీకరిస్తే, తాము ఇళ్లకు వెళ్లిపోతామని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రంకా పేర్కొన్నారు. ఇక ?కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం అనేది ఒక సాధారణ మానవుడు సాధించిన విజయంగా సీజేపీ ప్రతినిధి అశుతోష్ రంకా అభివర్ణించారు. నీట్ పేపర్ లీకేజీపై విద్యార్థుల నిరసనలు తార స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. దేశ యువత అయోమయ వలయంలో చిక్కుకోకుండా ఉండేందుకు, విద్యార్థుల విస్తృత ప్రయోజనాలను కాపాడేందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా, ఇది యువత సాధించిన విజయమని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు.

# వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం!



నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దుమారం కొనసాగుతున్న వేళ, పరీక్షల అక్రమాలకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవడం కోసం కేంద్రం సిద్ధమైంది. పబ్లిక్ ఎగ్జామ్స్ (అక్రమ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు-2026ను కేంద్రం రెడీ చేసింది. ఇప్పటికే కేబినెట్ ఆమోదించిన చట్ట సవరణ ముసాయిదా బిల్లును సోమవారమే పార్లమెంటు ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ బిల్లు ప్రకారం, పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించారు. జరిమానాను రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేశారు. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను రూ.1కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చారు. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదనలు చేశారు. ఒక వేళ నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 కోట్ల వరకు జరిమానా విధించను న్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను రూ.1కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది. అంతేకాదు ఇందులో నేరానికి పాల్పడిన సంస్థల ఆస్తుల జప్తు అంశాన్నీ చేర్చింది. ప్రశ్నాపత్రాలు లీక్ చేయడం, ఓఎంఆర్‌లను తారుమారు చేయడం, నకిలీ వెబ్?సైట్లు సృష్టించడం, ఫేక్ అడ్మిట్ కార్డులు జారీ చేయడం మొదలైన 15 అక్రమ కార్యకలాపాలకు తాజా బిల్లు వర్తింపజేస్తున్నట్లు సమాచారం.

**ఫాస్ట్ ట్రాక్ కోర్టులు**

రోజువారీ విచారణలు జరపడానికి ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు బిల్లులో పేర్కొంది. ఛార్జ్ షీట్ దాఖలైన 3 నెలల్లోపు విచారణ ప్రక్రియను పూర్తి చేసేలా నిబంధన పెట్టింది. ప్రతిపాదిత సవరణ చట్టం అమలులోకి రాకముందే పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించే అధికారాన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కల్పించింది. ఫాస్ట్-ట్రాక్ కోర్టు తీర్పులపై దాఖలయ్యే అప్పీళ్లను హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తుల డివిజన్ బెంచ్ విచారించాలని ప్రతిపాదించింది. వీలైనంత వరకు 3 నెలల్లోపు అప్పీళ్లపై నిర్ణయం తీసుకునేలా నిబంధన పెట్టింది. చట్ట సవరణ బిల్లును సోమవారం పార్లమెంటు ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రస్తుతమున్న చట్టం ఏం చెబుతోంది?**

పరీక్ష పేపర్ల లీకేజీ, చీటింగ్ నేరాలకు పాల్పడిన వారికి ముదేళ్ల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించవచ్చు. సంఘటిత నేరానికి పాల్పడిన ముఠాలకు, సంస్థల సభ్యులకు 5ఏళ్ల నుంచి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.1 కోటి జరిమానా వేసే అవకాశం ఉంది. ఈ చట్టం యూపీఎస్?సీ, ఎస్?ఎస్?సీలతోపాటు, నీట్?-యూజీ, జేఈఈ, సీయూఈటీ పరీక్షలకు వర్తిస్తుంది.

**ఉద్యోగుల తొలగింపు**

నీట్ ఆందోళనల నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో నీట్-యూజీ (2026) ప్రశ్నపత్రం లీకేజి వివాదానికి సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)లోని 47 మంది సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించారు. వీరిలో కొందరిపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోనున్నట్టు అధికారులు తెలిపారు. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషీని పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేసిన నేపథ్యంలోనే ఈ పరిణామం జరగడం గమనార్హం. దీంతోపాటు ఎన్‌టీఏ అనుసరిస్తున్న ఔట్‌సోర్సింగ్ విధానంలో మార్పులు చేసి, పేపర్ లీకేజికి వీలు లేకుండా చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

## సూర్యనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసిన ముస్లిం మైనార్టీ నాయకులు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 25 (ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ మహబూబ్ భాషా (బిగ్ బాస్) ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నాయకులు శనివారం బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులతో పలు అంశాలపై చర్చించిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముస్లిం మైనారిటీల అభ్యున్నతి, సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. మైనారిటీల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## తొలి ఏకాదశి సందర్బంగా పొట్టేత్తిన భక్తులు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ కాట్రేనికోన మండలం కాట్రేనికోన పరమేశ్వరి కాంప్లెక్స్ లో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజల నిర్వహించారు . వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించిన తరువాత మొదటి తొలిఏకాదశి కావడంతో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## వార్డుల్లో పర్యటించిన స్పెషల్ ఆఫీసర్ మరియు మున్సిపల్ కమీషనర్



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ జులై 25 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో అధి కారులు విస్తృతంగా పర్యటించారు. మార్నింగ్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా బద్వేల్ రెవిన్యూ డివి జనల్ ఆఫీసర్ మరియు పురపాలక సంఘం ప్రత్యేక అధికారి ఎ. చంద్రమోహన్ మున్సిపల్ కమీషనర్ యం.కృష్ణ గారు సంబంధిత అధికారులతో కలిసిపలు వార్డులను సందర్శించా రు. ఈ పర్యటనలో భాగంగా వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, రోడ్ల పరిస్థితి, డ్రైనేజీల నిర్వహణ, తాగునీటి సరఫరా మరియు ప్రజా సమస్యలను వారు క్షేత్రస్థా యిలో పరిశీలించారు. అనంతరం సమస్యల పరిష్కారానికి సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని వారు పేర్కొన్నారు.

## ఉద్యోగాలు ఊడుతాయంటే ఏఐ విజయం ఎవరికి కావాలి : సత్య నాదెళ్ల

కృత్రిమ మేథపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోవడానికి ప్రధాన కారణం ఉద్యోగాలు పోతాయనే భయమేనని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల అన్నారు. ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఆయన.. ఏఐవల్ల నాలెడ్జ్ ఆధారిత ఉద్యోగాలన్నీ పోతాయని ఒకవైపు చెబుతారని, మరోవైపు అదే టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నామని గర్వంగా ప్రకటిస్తున్నారని అన్నారు. ఉద్యోగాలే పోతాయంటే ఏఐ విజయాన్ని ఎవరు కోరుకుంటారని ప్రశ్నించారు. ఏఐ రంగం గురించి మాట్లాడుతున్న తీరువల్లే ప్రజల విశ్వాసం దెబ్బతిన్నదని నాదెళ్ల అభిప్రాయపడ్డారు. ఉద్యోగాలు కోల్పోతామనే ఆందోళన ప్రజల్లో బలపడిందని, అందుకే ఏఐపై అనుమానాలు పెరుగుతున్నాయని చెప్పారు. కాలేజీల్లో ఏఐ గురించి మాట్లాడితే వ్యతిరేక స్పందన రావడం కూడా ఈ పరిస్థితికి నిదర్శనమన్నారు. ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందాలంటే ఏఐవల్ల సమాజానికి ప్రత్యక్ష ప్రయోజనాలు కనిపించాల్సిన అవసరం ఉందని నాదెళ్ల సూచించారు. ఉదాహరణకు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తే స్థానిక ఉపాధి, పన్ను ఆదాయం, పాఠశాలలు, మౌలిక వసతుల వంటి రంగాలకు ఎలా మేలు జరుగుతుందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నాదెళ్ల అన్నారు. ఏఐ మనుషుల ఉద్యోగాలను లాక్కోవడానికి కాకుండా కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి ఉపయోగపడాలని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఏయే కొత్త ఉద్యోగాలు అవసరమవుతాయో గుర్తించడం, వాటికి తగిన వేతనాలు నిర్ణయించడంలో కూడా ఏఐ కీలకపాత్ర పోషించగలదని తెలిపారు.

## మెరిడియన్ స్పెషల్ ఎడిషన్.. కేవలం 85 మాత్రమే!

జీప్ ఇండియా.. మెరిడియన్ 85వ యానివెర్సరీ ఎడిషన్‌ను రూ.36.05 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో లాంచ్ చేసింది. దీనికి కంపెనీ కేవలం 85 యూనిట్లకు మాత్రమే పరిమితం చేసింది. ఈ స్పెషల్ ఎడిషన్, టాప్ స్పెక్ ఓవర్‌ల్యాండ్ వేరియంట్ ఆధారంగా నిర్మితమైంది. ఇది చూడటానికి స్టాండర్డ్ మోడల్ మాదిరిగా అనిపించినప్పటికీ.. యానివర్సరీ ఎడిషన్‌లో కొన్ని కాస్మొటిక్ అప్డేట్స్ గమనించవచ్చు. ముందు డోర్లు, టెయిల్‌గేట్, వీల్ సెంటర్ క్యాప్స్‌పై 85వ వార్షికోత్సవ డీకాల్స్‌తో పాటు, గ్లాస్ బ్లాక్ 18-అంగుళాల అల్లాయ్ వీల్స్ పొందుతుంది. ఇది తెలుపు, మెటాలిక్ గ్రీన్, ఎరుపు, గ్రిజియో మాగ్నీషియో, నలుపు రంగులలో లభిస్తుంది. క్యాబిన్ మొత్తం నలుపు రంగు థీమ్‌తో ఉంటుంది. డాష్‌బోర్డ్ అంతటా మాయన్ గోల్డ్ ట్రిమ్, కాంట్రాస్ట్ డిటైలింగ్‌తో పాటు యాంబియంట్ లైటింగ్ కూడా ఉంటుంది.

# మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న కమలాపురం

**: జడ్జి ఎస్ .మధుసూదన్ రావు, కుటుంబ సభ్యులు**

**బేతంచెర్ల:జూలై 25,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండల పరిధిలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామిని కడప జిల్లా, కమలాపురం సివిల్ జడ్జి ఎస్. మధుసూదన్ రావు కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో జడ్జి కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారి దర్శనానికి తీసుకువెళ్లారు. అనంతరం జడ్జి దంపతులు, కుటుంబ సభ్యులు శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామిని భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య జడ్జి ఎస్ మధుసూదన్ రావు కుటుంబానికి స్వామివారి ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ



కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ల్యాణ చక్రవర్తి, టెంపుల్ ఇన్స్పెక్టర్ పోలేశ్వర రావు, అధికారులు భక్తులు పాల్గొన్నారు. జడ్జి కుటుంబ సభ్యులు కర్నూల్ సీనియర్ అడ్వకేట్ సి.పి.మద్దిలేటి, భక్తులు పాల్గొన్నారు.

# గౌరవించలేని పదవులెందుకు ఎంపీపీ: సుమంగళి

**గౌరవ వేతనాలకు నిధులు లేవట.. రవాణా చార్జీలు చెల్లింపుకు ఇదే మాట**

**పాలకవర్గం సభ్యుల పేర్లు శిలాఫలకం ఏర్పాటు కలేనా**

**మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ ఆవేదన ఐదేళ్ల పదవీ కాలానికి చివరి సమావేశం**

**అత్యవసర సమావేశం.. శిలాఫలకం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్న ఎంపీడీవో**

**ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం డిసి చైర్మన్ రామభద్ర రాజు**




**పోడూరు, (ప్రజా జ్యోతి), - జులై -25 :** గౌరవ వేతనాలు.. రవాణా చార్జీలు చెల్లించకుండా గౌరవించలేని పదవులు ఎందుకు అని ఎంపీపీ ఎస్ సుమంగళి ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఎంపీటీసీ పాలకవర్గం, సభ్యులకు సెప్టెంబరు నేలతో పదవీకాలం పూర్తి కావడం ఇదే చివరి సమావేశం కావడం గమనార్హం. పదవీకాలం పూర్తిగా వస్తున్న వేతనాలు చెల్లింపు లేవని గతం నుంచి ఎంపీటీసీ సభ్యులు విన్నవించిన బడ్జెట్ నిధులు లేవని మాట తప్ప అధికారులు చర్యలు తీసుకోకపోవడం సభ్యులను ఆవేదన గురిచేస్తుంది. ఈ విషయం సాక్షాత్తు ఎంపీపీ సుమంగళి సభలో ఆవేదన వ్యక్తం చేయడం బాధాకరం అని పలువురు ఎంపీటీసీలు విమర్శించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలకొల్లు నీటి పంపిణీ సంఘ అధ్యక్షుడు పెన్మెత్స రామభద్రరాజు హాజరై మాట్లాడుతూ రైతులు, అధికారుల సమన్వయం చేసుకుని ప్రతీ ఎకరానికి సాగునీరు దించడానికి కృషి చేస్తున్నామన్నారు. వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో సాగునీరు ఇబ్బంది కొన్ని ప్రాంతాల్లో ఉందని స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రతీ ఎకరానికి సాగునీరు అందించి రైతులందరికీ న్యాయం చేస్తామని, ఈ విషయంలో ఆపోహలు వీడి అధికారులకు సహకరించాలని కోరారు. మట్టపర్రులో గత రెండు నెలల మంది తాగునీరు ఇబ్బంది ఉందని వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మట్టపర్రులో వంతెన నిర్మాణంలో ఉన్న కారణంగా మంచినీటి సరఫరా నిలుపుదల చేశామని, వారం రోజుల్లో మంచినీటి సరఫరా పునరుద్ధరణ చేస్తామన్నారు. గుమ్మలూరు సమగ్ర మంచినీటి చెరువుకి మంట కాలువ నుంచి నీరు తోడుకోనివ్వడం లేదని ఎంపీటీసీ అంబటి సుధాకర్ అదికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జలవనరుల ఏఈ శ్రీనివాసరావు స్పందిస్తూ సాగునీటి ఎద్దడి ఉన్న కారణంగా ఒక మోటార్ వినియోగించి నీటిని తోడుకోవాలని సూచించారు. మండల పరిషత్ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగిసిపోతోందని, అయితే స్థానిక కార్యాలయ ఆవరణలో సభ్యులందరి పేర్లతో బోర్డు ప్రదర్శించాలని గత రెండు, మూడు సమావేశాల నుంచి కోరుతున్నామని ఎంపీటీసీ సభ్యులు మానెపల్లి శ్రీదర్, దూసనపూడి దొరబాబు. ఎర్రం శెట్టి వెంకట నరసింహారావు ఎంపిడివో దృష్టికి తీసుకువచ్చాడు. దీనిపై ఎంపీడీవో మంగాకుమారి స్పందిస్తూ సభ్యులందరితో అత్యవసల సమావేశం ఏర్పాటు చేసి బోర్డు ప్రదర్శనకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో పలు శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. 'డిప్యూటీ తహసినార్ కేవీ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

# 15 ఏళ్లుగా బద్వేల్ అభివృద్ధి శూన్యం సీపీఐ

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 24 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణం మున్సిపాలిటీగా ఏర్పడి 15 సంవత్సరాలు పూర్తవుతున్నా అభివృద్ధికి నోచుకోలేదని సీపీఐ పట్టణ కార్యదర్శి పెదుళ్లపల్లి బాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీగా ఉన్నప్పుడే అభివృద్ధి కనిపించిందని, మున్సిపాలిటీ అయ్యాక అంతా శూన్యమన్నారు. శనివారం నాడు బద్వేల్ జేవీ భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత అభివృద్ధి కోసం ఒకసారి 130 కోట్లు, మరోసారి 100 కోట్ల నిధులు తెచ్చామని అధికార, ప్రతిపక్ష నేతలు చెప్పుకోవడం తప్ప నేలపై అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ఇటీవల పట్టణ సుందరీకరణ పేరుతో 32 కోట్లతో వీధి లైట్లు, డ్రైనేజీ కాలువల పనులు చేపట్టినట్లు చెబుతున్నారని, అయితే వందల కోట్ల రూపాయలు ఎక్కడ ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.




**దళితవాడల పరిస్థితి దయనీయం**

బద్వేల్ నిజంగా అభివృద్ధి అయితే చిల్డ్రన్స్ పార్కు, మినీ స్టేడియం, వాకింగ్ ట్రాక్ ఎక్కడ అని ప్రశ్నించారు. పట్టణంలో "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న చందంగా కొన్ని ప్రాంతాలకే పరిమితమైందన్నారు. దళితులు, బీసీలు, ముస్లిం మైనార్టీలు, పేదలు నివసించే ప్రాంతాల్లో అభివృద్ధి కరువైందని అన్నారు. పట్టణంలో దాదాపు 10 దళితవాడలు ఉంటే స్మశానాలు లేవని, ఉన్నా రోడ్లు, ప్రహరీ గోడలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉమ్మడి వేదికకు పిలుపు**

బద్వేల్ అభివృద్ధి కోసం రాజకీయ నాయకులు, దళిత సంఘాలు, విద్యార్థి-యువజన సంఘాలు, మైనార్టీ సంఘాలతో కలిపి ఒక ఉమ్మడి వేదికను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ వేదిక నిరంతరం అభివృద్ధిపై అధికారులను, పాలకపక్షాన్ని ప్రశ్నిస్తుందన్నారు. అన్ని పక్షాల నాయకులు సహకరించాలని, ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే యువతతో కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఐ రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్, జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి మునిరత్నం, సంఘమిత్ర వ్యవస్థాపక అధ్యక్షులు సుద్దల పెంచలయ్య, దళిత నాయకులు ఓఎస్వి ప్రసాద్, అంబేద్కర్ పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షులు ముళ్లపాటి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల త్రాగునీటి కొరతకై తమ వంతు సాయం అందించిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు.

**-సమస్య చిన్నదైన, పెద్దదైన పరిష్కరించడంలో ముందంజ... ఎమ్మెల్యే అమిలినేని.**

**-విద్యార్థుల దాహం తీర్చేందుకు టిడిపి నాయకులు కృషి.**

**కళ్యాణదుర్గం : ప్రజా జ్యోతి న్యూస్ జూలై 25వ తేదీన.** కుందిర్పి మండల పరిధిలోని ఎనునులదొడ్డి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు చదువుతున్న విద్యార్థులకు కొంత కాలంగా త్రాగునీటి సమస్య ఉన్నందున, పాఠశాలలో పనిచేస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులకు త్రాగునీరు చాలా ఇబ్బందిగా మారడంతో,తమ సమస్యను గమనించిన గ్రామ టీడీపి నాయకులు యువకులు కలిసి తమ పాఠశాలలో పిల్లల,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్య గురించి శాసన సభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి వివరించగా,ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా వెంటనే స్పందించి విద్యార్థుల కోసం త్రాగునీటి సమస్యను తీర్చేందుకు 1000 లీటర్ల ట్యాంకర్ ను పంపించడం జరిగింది.నియజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎనునుల దొడ్డి టీడీపి నాయకులు ప్రసాద్, రాజు, చైర్మన్ బాబు, మాజీ స్టోర్ డీలర్ వెట్టి హనుమంత రాయుడు, జోగి సిద్ధప్ప, మాజీ స్టోర్ డీలర్ వడ్డే ఆంజనేయులు, తిమ్మరాయుడు కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



## సోములగూడెం ఆశ్రమ పాఠశాల సందర్శన!..

**ఎం.పి.పి కారం లక్ష్మి!..**



**వి.ఆర్.పురం,జులై25(ప్రజాజ్యోతి ప్రతినిధి)**వరరామచంద్రాపురం, మండలం సోములగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను శనివారం, మధ్యాహ్నం 12 గంటల సమయంలో విద్యార్థుల వద్దకు వెళ్లి వారి చదువు, ఆరోగ్యం విషయాలను ఎం.పీ.పీ కారం లక్ష్మి, అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కొంతమందికి విరేచనాలు అవుతున్నాయని తెలుసుకున్న ఎం.పి.పి. కారం లక్ష్మి, తక్షణమే వరరామచంద్రాపురం, రేఖపల్లి, పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్,కు వివరించి, విద్యార్థులకు వైద్యపరీక్షలు చేయించారు.తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని కోరారు. లేవట్రిన్స్ నిండిపోయి దుర్గంధ వాసన వస్తున్నాయని, క్లీన్చేయించాలని, సూచించారు.హాస్టల్ కు ఏ.ఎన్.ఎం, ను నియమించాలని కోరారు.విద్యార్థులను మంచిగా చదువుకోవాలంటే సదుపాయాలు కల్పించాలని సూచించారు.మెను సక్రమంగా అమలు చేయాలని హెచ్.ఎం, వార్డెన్ లను ఆదేశించారు.ఈ పరిశీలనలో ఎం.పీ.పీ కారం లక్ష్మి,తో పాటు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్,చిన్న మట్టపల్లి ఎం.పీ.టీ.సీ పూనెం.ప్రదీప్ కుమార్,కారం. సుందరయ్య, గ్రామ పెద్దలు ఆసు. లక్ష్మయ్య, పీసా కార్యదర్శి వుయిక.దుర్గారావు, పంకు.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పోరాట విజయమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా


**విద్యార్థుల ఐక్య ఉద్యమాలకు ఇది చారిత్రాత్మక విజయం**

**-- ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**మదనపల్లి, జూలై 25 ప్రజా జ్యోతి** నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు చేపట్టిన నిరంతర పోరాటాల ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన విధానాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలు దేశవ్యాప్తంగా ప్రజల మద్దతు పొందాయని, చివరకు కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి మంత్రి రాజీనామా చేయాల్సి రావడం విద్యార్థుల ఐక్య పోరాట శక్తికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడితే ఫలితం సాధించవచ్చని ఈ ఘటన మరోసారి నిరూపించిందన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయాలని ప్రయత్నించినా, వారి ఐక్యత ముందు అధికార అహంకారం నిలవలేదనివ్యాఖ్యానించారు.నీట్ పరీక్షల వ్యవహారంలో జరిగిన అన్ని అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం, విశ్వసనీయత ఉండేలా శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు.దేశ యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యత ప్రభుత్వం పై ఉందని, విద్యను కార్పొరేట్ ప్రయోజనాలకు బలి చేయకుండా ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించాలని సాంబశివ అన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం జరిగే ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఏఐటీయూసీ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## శ్రీ మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి మహోత్సవాలు వైభవం



**బేతంచెర్ల: జూలై 25,(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండల పరిధిలోని శ్రీ మద్దిలేటి నరసింహస్వామి వారి దేవస్థానంలో తొలి ఏకాదశి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ఉప కమిషనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో వేదోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఉదయం మేలుకొలుపు, సుప్రభాత సేవ, దివ్య పంచామృతాభిషేకం, నీరాజనం, మంత్రపుష్పం, శ్రీమహావిష్ణువుకు విష్ణు సహస్రనామావళి పారాయణం, తులసీదళార్చన తదితర విశేష సేవలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు.సాయంత్రం విశ్వనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, మండపారాధనతో పాటు యోగనిద్రలోకి ప్రవేశించే శ్రీమహావిష్ణువుకు విశేష పాదపద్మ తులసీదళార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తొలి ఏకాదశి ఆధ్యాత్మిక విశిష్టతను భక్తులకు వివరించారు. పురాణాల ప్రకారం తొలి ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువును భక్తిశ్రద్ధలతో ఆరాధించిన వారికి సర్వపాప విముక్తి లభించి మోక్షప్రాప్తి సిద్ధిస్తుందని తెలిపారు. ఈ ఏకాదశి అనంతరం శ్రావణ మాస పర్వదినాలు ప్రారంభమవుతాయని, చాతుర్మాస్య దీక్షలు కూడా ఈ రోజునే ఆరంభమవుతాయని పేర్కొన్నారు. ఈ విశిష్ట పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మహోత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడింది.

# ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలి

## ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందించిన : సిపిఐ లిబరేషన్



**గోపవరం జులై 25 ప్రజా జ్యోతి న్యూస్.........**బద్వేలు మండలంలోని చెన్నంపల్లి బయన పల్లె ఇమడాపురం రెవెన్యూ గ్రామాల పరిధిలోని ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని మరియు చెన్నంపల్లి గ్రామ పొలం 1580ఎ లోని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని మినీ స్టేడియానికి కేటాయించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం బద్వేల్ మండల తహసిల్దార్ తిరుమల బాబు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, బద్వేలు నుండి కడప రోడ్డుకు ఇరువైపులా ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెన్నంపల్లి బయనపల్లె ఇమడాపురం రెవెన్యూ గ్రామాల పరిధిలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములు, రస్తాలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓ ముఖ్య నేత అనుచరులైన కొంతమంది ఆక్రమించుకుని ఫెన్సింగ్లు వేసుకుని కోట్లాది రూపాయలకు అమ్మకాలు చేస్తున్నారని తక్షణమే వాటన్నింటినీ స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు వేసి ఆక్రమణదారులపై కేసులు నమోదు చేసి ఆ భూములను ప్రభుత్వ ప్రజా అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బద్వేలు పట్టణానికి అతి చేరువలో ఉన్న 1580 ఏ లోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని బద్వేల్ ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం మినీ స్టేడియానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. చెన్నంపల్లి గ్రామ పొలంలోని 1567ఎ, 1569ఎ,1580, 1753,1755,1569 బయినపల్లి పరిధిలోని 22,23ఎ, 24ఎ, 26, 32, 33 మరియు ఇమడాపురం పరిధిలోని సర్వేనెంబర్ 74 బి లోని ఎకరా 24 సెంట్లు, 148 బి లో అక్రమంగా ఆన్లైన్ చేయించుకున్న ఎకరా 30 సెంట్లు భూములలో హెచ్చరిక బోర్డులు వేసి కాపాడాలని ఆయన కోరారు. బద్వేల్ ప్రాంతంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వారు ఇష్టారీతిన ఆక్రమణలకు పాల్పడుతున్నారని, అధికారుల ఆదేశాలను సైతం లెక్కచేయడం లేదని ఇది పరిపాటిగా మారిందని తక్షణమే ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఈ ఆక్రమణ పరంపరకు అడ్డుకట్ట వేయాలని ఇలాగే కొనసాగితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య నియోజకవర్గ కమిటీ సభ్యులు విజయరావు, రామరాజు, బాబు, సంజీవ రాయుడు, మహబూబ్ బాషా, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుడు ముద్రగడను కోల్పోవడం అత్యంత బాధాకరం వంబోలు పోసిబాబు



**తాళ్లపూడి, జూలై 25, ప్రజాజ్యోతి న్యూస్** కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతికి చింతిస్తూ వారి చిత్రపటానికి నివాళులర్పించి పద్మనాభం తనయుడు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబును మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వైసిపి జిల్లా యాక్టివిటీ సెక్రటరీ వంబోలు పోసిబాబు ఈ సందర్భంగా పోసిబాబు మాట్లాడుతూ "కాపుల రిజర్వేషన్ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ఉద్యమ నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరం అని పద్మనాభం కాపు సమాజం కోసం చేసిన పోరాటాలు, త్యాగాలు చరిత్రలో నిలిచిపోతాయి. ఆయన ఆశయాలనుకొనసాగించడం కోసం అందరం కృషి చేయాలి" అని అన్నారు. పద్మనాభం లేని లోటు కాపు సామాజిక వర్గానికి తీరనిదని, ఆయన సేవలు ఎప్పటికీగుర్తుండి పోతాయని కొనియాడారు. పరామర్శించిన వారిలో కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం,కరిబండి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు

## చదువుకొని ఉద్యోగాల కోసం ఎదురుచూడకండి

**యువత జీవనోపాధికి స్వయం ఉపాధి పై ఆధారపడండి**

ఎస్సై శ్రీకాంత్



**నంద్యాల (దొర్నిపాడు) జూలై 25 ప్రజాజ్యోతి** దేశంలో ఎంతో మంది విద్యార్థులు మంచి మంచి ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కొరకు ఎదురుచూస్తున్నారు, అలా ఎదురు చూడకుండా చదువుకున్న యువకులు జీవనోపాధికి స్వయం ఉపాధి పై ఆధారపడడం ఎంతో మేలు అని ఎస్సై శ్రీకాంత్ అన్నారు ,మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామానికి చెందిన నాయన గారి రాఘవ అనే యువకుడు ఇంటర్ వరకు చదువుకొని తండ్రి లేకున్నా అమ్మ ,అక్కచెల్లెళ్ల కోసం పై చదువులు చదివి ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా విద్యను మధ్యలో మానేసి స్వయం ఉపాధిగా చౌడేశ్వరి టీ స్టాల్ ఏర్పాటు చేసుకున్నాడు శనివారం తొలి ఏకాదశి పర్వదినాన టీ స్టాల్ ప్రారంభానికి ఎస్సై శ్రీకాంత్ ను ఆహ్వానించి పురోహితులు దోరణాల ప్రసాద్ శర్మ చేత పూజలు నిర్వహించి ఎస్సై చేతుల మీదుగా రాఘవచేత ఎస్సై రిబ్బన్ కట్ చేసి టీ స్టాల్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్సైయువతను గురించి మాట్లాడుతూ చదువున్న, లేకున్నా ఒకరిపై ఆధారపడకుండా తెలివితేటలు స్వసక్తితో కుటుంబాల పోషణ కోసం కష్టపడి చేసేఏపని ఏదైనా తృప్తిగఉంటుందన్నారు, మీరు జీవించడంతో పాటు మరికొందరికి జీవనోపాధిని చూపుతూ ఆదర్శవంతులు అవుతారన్నారు యువతకు ఏ సమస్య వచ్చినా నా వంతు సహాయ సహకారం అందిస్తానన్నారు, ఈ కార్యక్రమంలో యువకులు ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో వరుణ హోమం



**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం నందు రాష్ట్రంలో నెలకొన్న వర్షాలు లేక అనావృష్టి నివారణకు గాను శనివారం అన్ని దేవస్థాన ము లందు 3 రోజులు దీక్షతో వారుణ సూక్త, విరాట పర్వ సుందర కాండ పారాయణములు, వరుణ రుష్య శృంగ మహర్షి మంత్ర జపం నిర్వహించి, శ్రీ ఆంజనేయ స్వామి వారి ఉత్సవమూర్తికి 108 కలషములతో అభిషేకం, వరుణ మంత్ర హోమం, పూర్ణాహుతి తో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మేడేపల్లి విజయ రాజు, అనువంశిక ధర్మకర్తలు కె.సుగుణమ్మ, కె. అనంతచార్యులు, ప్రధాన అర్చకులు కె. రాఘ వాచార్యులు వేద పండితులు, అర్చకులు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫాకల్టీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** 2026-27 విద్యా సంవత్సరానికి గాను స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనోమస్)లో ఈ క్రింది కనపరిచిన గెస్ట్ ఫాకల్టీ పోస్టులకు కామర్స్, ఎకనామిక్స్, కంప్యూటర్ సైన్స్, బోటనీ లో ఒక్కో పోస్ట్ కి పీజీ లో 55 శాతం గలిగి నెట్, ఎపిసెట్ లేదా పీహెచ్డీ కలిగి అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు బయో డాటా జిరాక్స్ కాపీలతో 27/07/2026 ఉదయం 10.00 గంటలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య ని కలిసి వాక్ ఇన్ ఇంటర్వ్యూ మరియు డెమో లో పాల్గొనవచ్చు. మరిన్ని వివరాలకు క్రింది నెంబర్ ను లేదా రవిశంకర్ శర్మ వైస్ ప్రిన్సిపాల్ ని సంప్రదించవచ్చు. సెల్ నెంబర్ 9398657110.

## మంత్రి సత్య కుమార్, మంత్రి నిమ్మల రామానాయుడు కలిసిన నాగసముద్రం శ్రీదేవి



**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** శనివారం కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలో ఆయుర్వేదిక హాస్పిటల్ ప్రారంభోత్సవానికి వెళ్తున్న సమయంలో గుంతకల్లు రైల్వే స్టేషన్ కు విచ్చేసినటు వంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యు లు సత్య కుమార్ యాదవ్ మరియు ఆంధ్రప్రదేశ్ భారీ నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానా యుడు ని బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్ ని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగసముద్రం శ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిశారు.


## మంత్రులను ఘన స్వాగతం పలికిన యువ నాయకుడు అనిల్ గౌడ్



**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** శనివారం ఆస్పరిలో జరుగుతున్న సీఎం చంద్రబాబు కార్యక్రమనికి గుంతకల్లు మీదుగా వెళుతున్న ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామనాయుడు,ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాలు మేరకు యువనేత అనిల్ గౌడ్ తెదేపా శ్రేణులతో కలిసి గుంతకల్లు రైల్వే స్టేషన్ లో ఘన స్వాగతం పలికిన అనంతరం రైల్వే గెస్ట్ హౌస్ నందు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తి పంట భీమా గడువు ఈనెల 31 వరకు పొడిగింపు

**: గొల్లప్రోలు మండల వ్యవసాయ అధికారి సత్యనారాయణ**




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు ప్రస్తుత ఖరీఫ్-2026 సీజన్‌కు గానూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటల భీమా గడువును ప్రభుత్వం పొడిగించిందని గొల్లప్రోలు మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా గొల్లప్రోలు మండలంలో ప్రత్తి సాగు చేసే రైతులు ఎక్కువగా ఉన్నందున, వారి కోసం ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేక వాతావరణ ఆధారిత క్రాప్ ఇన్సూరెన్స్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు.

**ప్రత్తి పంట భీమా వివరాలు:**

**చివరి తేదీ:** ప్రత్తి పంటకు వాతావరణ ఆధారిత భీమా కట్టే గడువును ఈనెల 31-07-2026 వరకు పొడిగించారు.

**ప్రీమియం వివరాలు:** రైతులు ఎకరాకు రూ. 2,000/- ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.

**భీమా పరిహారం:** పంట నష్టం జరిగితే ఎకరాకు రూ. 40,000/- వరకు భీమా వర్తిస్తుంది.

**అర్హత:** ఇప్పటికే ప్రత్తి పంట వేసిన వారితో పాటు, రాబోయే రోజుల్లో వేయబోయే రైతులు కూడా ఈ నెల 31 లోపు భీమా కట్టుకోవచ్చు.మండలంలో ఇప్పటివరకు 171 మంది కౌలు రైతులు ఈ ప్రీమియం చెల్లించారని వ్యవసాయ అధికారి తెలిపారు. అలాగే బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న రైతులకు సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని బ్యాంకర్లు ఇప్పటికే రికవరీ చేశారని పేర్కొన్నారు. రైతులు తమ సమీపంలోని మీసేవ కేంద్రాల్లో గానీ, లేదా ఏదైనా బ్యాంకులో గానీ ఈ ప్రీమియం సొమ్మును చెల్లించవచ్చని స్పష్టం చేశారు.

**వరి పంట భీమా వివరాలు:**

మండలంలోని వరి రైతులు కూడా భీమా సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. వరి పంటకు ఎకరాకు రూ. 760/- ప్రీమియం చొప్పున ఆగస్టు 15 వ తేదీ లోపల చెల్లించాల్సి ఉంటుంది. రైతులు ఈ మొత్తాన్ని బ్యాంకులు, సహకార సొసైటీలు లేదా మీసేవ కేంద్రాల ద్వారా గడువు లోపల చెల్లించి తమ పంటలకు రక్షణ కల్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ కోరారు.

## ప్రధాని సభకు సాలూరు పరిశీలకుడిగా కొత్తపల్లి ఆశీష్ లాల్




**అభినందనలు తెలిపిన నామా సురేంద్ర కుమార్**

**తాళ్లపూడి, జులై 25, ప్రజాజ్యోతి న్యూస్** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచ్చేయనున్న సందర్భంగా, సాలూరు నియోజకవర్గ పరిశీలకుడిగానియమితులైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తపల్లి ఆశీష్ లాల్ కు టీడీపీనాయకులు అభినందనలు తెలిపారు. టీడీపీ నాయకుడు నామా సురేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేసే బాధ్యతను పార్టీ ఆశీష్ లాల్‌కు అప్పగించడం సంతోషదాయకం అని యువ నాయకుడిగా ఆయన పార్టీకి, ప్రజలకు చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శం" అనికొనియాడారు భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త శకం మొదలవుతుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పరిశ్రమలు, పర్యాటకం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా సాలూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .కొత్తపల్లి ఆశీష్ లాల్ స్పందిస్తూతనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ప్రధానమంత్రి పర్యటనను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు

## విద్యార్థులకు శక్తి యాప్ గురించి క్లుప్తంగా చెప్పిన డోన్ సీఐ,



**డోన్( ప్రజా జ్యోతి) జులై 25** నంద్యాల జిల్లాలో ,డోన్ ఆదేశాల మేరకుశక్తి టీం సిబ్బంది డోన్‌జఐ ఇంతాజ్ భాష ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విద్యార్థి, విద్యార్థినులకు ప్రతిష్టాత్మకంగా గవర్నమెంట్ కల్పించిన శక్తి యాప్ గురించి తెలియజేస్తూ శక్తి యాప్ నంబర్ (7993485111) ను తెలుపుతూ ప్రస్తుతం సమాజంలో మహిళల కోసం ఏర్పాటుచేసిన చట్టాల గురించి ఆ చట్టాల వల్ల వాళ్లకు కలిగే రక్షణ గురించి తెలుపుతూ, ముఖ్యం గా ఫోక్సో చట్టం గురించి తెలియజేయడం అయినది సమాజంలో ఎవరన్నా మీతో అసభ్యంగా లేదా దురుసుగా ప్రవర్తించినప్పుడు మీరు పోలీసువారికి తెలియపరిస్తే మీకు పోలీస్,రక్షణగా ఉంటారని, అలాంటి ఆపద సమయాల్లో ఎమర్జెన్సీ నెంబర్స్ అయినా (112,100) కి కాల్ చేసి సమాచారం ఇస్తే పోలీసు వెంటనే అక్కడికి వస్తారు అని తెలియజేయడం జరిగినది,అలాగే బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరిగినచో 1098 ఫిర్యాదు చేయవలెనని, ఉమెన్,వెల్ఫేర్ 181 గురించి, గంజాయి మాదక ద్రవ్యలు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలల్ గురించి తెలుపుతూ, అలాగే సైబర్ క్రైమ్ గురించి తెలుపుతూ క్రైమ్ జరిగిన 2 గంటలలోపల సమాచారం ఇస్తే వారు పోగొట్టుకున్న వస్తువులు కానీ, డబ్బులు కానీ తిరిగి త్వరగా తీసుకురావడానికి అవకాశం ఉంటుంది అని అలాంటి అప్పుడు వెంటనే 1930 కి ఫోన్ చేసి కంప్లైంట్ చేయాలి అని చెబుతూ, అందరు ఇంటికి వెళ్ళాక అమ్మ నాన్న మొబైల్స్ నందు శక్తి యాప్ ఇన్స్టాల్ చేసుకొనవలెనని తెలుపుతూ అవేర్నెస్ కలిపిస్తూ ప్రోగ్రాము చేయడం జరిగినది, అని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టౌన్ సిఐ ఇంతాజ్ భాష ,శక్తి టీం మహిళా పోలీస్ బృందం,

## జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్లు జూలై 25 (ప్రజా జ్యోతి):** శనివారం గుంతకల్ కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానా యుడు ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పత్తి హిమబిందు మర్యాదపూర్వ కంగా కలిసి, బొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు ఇంచార్జ్ దబ్బర నారాయణ మరియు వాల్మీకి కదిరప్ప పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి కలిసికట్టుగా వెళ్లాలి

**--- గుంతకల్లు మండల టిడిపి ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి**



**గుంతకల్లు జూలై 25 (ప్రజా జ్యోతి):** రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి కలిసికట్టుగా వెళ్లాలి గుంతకల్లు మండల టిడిపి ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలకు, వార్డు ఇన్‌చార్జులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులకు తెలియజేశారు. శనివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంపు కార్యాలయంలో గుంతకల్లు మండల ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పట్టణ టీడీపీ నాయకులు, వార్డు ఇన్‌చార్జులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు, కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ స్వామి మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన నిర్వహిం చనున్న ఎమ్మెల్యే డోర్–టు– డోర్ కార్యక్రమంలో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయమే లక్ష్యం గా అందరూ ఐకమత్యంతో పనిచేయాలని సూచించా రు. ప్రతి వార్డులో వార్డు ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు సమన్వయం తో ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిం చాలని తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు డోర్–టు–డోర్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో తీసుకున్నా రని, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్య లను తెలుసుకోవడానికి ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ టికెట్ ఆశిస్తున్న నాయకులు ఎంతమంది ఉన్నా, ప్రజల్లో మంచి పేరు సంపాదించి, పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన వారికే తొలి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి వచ్చినా, తెలుగుదేశం పార్టీ విజయ మే లక్ష్యంగా ప్రతి నాయకు డు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకు డికి న్యాయం జరిగేలా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కట్టుబడి ఉన్నారని, వారి సేవలకు తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందని తెలిపారు. సోమవారం నుంచి ప్రారంభ మయ్యే డోర్–టు–డోర్ కార్యక్రమానికి వార్డుల వారీగా కార్యాచరణ రూపొందించి, ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలుస్తారని చెప్పారు. ప్రతి నాయకుడు, కౌన్సిలర్ ఆశావహుడు ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తూ పార్టీకి మరింత బలం చేకూర్చాలని నారాయణస్వామి పిలుపునిచ్చారు.

## హద్దులు దాటి వైద్యం చేసే ఆర్ఎంపీల పై చర్యలు తప్పవు: డి ఎం హెచ్ ఓ కట్టా వెంకటేశ్వర్లు



**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** హద్దులు దాటి వైద్యం చేసే ఆర్ఎంపీల పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఉదయం అనంతపురంలోని డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయం నందు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి యస్. హరి ప్రసాద్ యాదవ్ అనంతపురం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి(డి ఎం అండ్ హెచ్ ఓ) కట్టా వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో వందలాదిమంది ఎలాంటి విద్యా అర్హతలు లేకుండా అధికారుల అనుమతులు లేకుండా ఆర్ఎంపీలుగా, పీఎంపీలుగా, ఏఎంపీలుగా, ఎఫ్ ఏ ఎంపీలుగా, చలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారని, ప్రధమ చికిత్స చేయకుండా హద్దులు దాటి వైద్యం చేస్తూ జలగల్ల రక్తం తాగుతున్నారని, ప్రజల నుండి విచ్చలవిడిగా డబ్బు గుంచుతున్నారని, ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వైద్యం కోసం నమ్మి వచ్చిన రోగులను ఆర్ఎంపీలు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు రిఫరల్ చేస్తూ వారిచ్చే ఇన్సెంటివ్ కి కక్కుతి పడి వైద్యం పేరుతో ప్రజలను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ప్రధమ చికిత్స కాకుండా హద్దులు దాటి వైద్యం చేసే వారిపై బాధితులు ఫిర్యాదు లు చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని ఇప్పటికే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పీజీ (పిజిఆర్ ఎస్) కు జిల్లాలోని అనేకమంది ఆర్ఎంపీలపై ఫిర్యాదులు అందిఉన్నాయని వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొనడం జరిగింది.

# పిఠాపురం జగ్గయ్య చెరువులో ఘనంగా ఏకలవ్య జయంతి కార్యక్రమం






**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువు నందు ఆషాడ మాసం తొలి ఏకదశి ఏకలవ్య మహారాజ్ జన్మదినం సందర్భంగా ఎరుకుల సంక్షేను సంఘం తరుపున జగ్గయ్య చెరువు ఏకలవ్య విగ్రహం వద్ద ఏకలవ్య జన్మదినం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా అధ్యక్షులు డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు పెండెం దొరబాబు, ఓదురు కిషోర్, పిఠాపురం జనసేన పట్టణ ఇంచార్జి డా చిక్కాల వరలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి తల్లి ముద్దుబిడ్డ ఎరుపులకు ఆరాధ్య దైవం గురువే దైవంగా భావించే ఉన్నతమైన వ్యక్తిత్వం గల ఏకలవ్య జయంతి పిఠాపురం పట్టణంలో అత్యంత ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందదాయకం అన్నారు. అలాగే ఎరుకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎరుకుల కమ్యూనిటీ భవనం కోరకు ప్రతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాలిపల్లి రాంబాబు, వార్డు ఇన్చార్జిలు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎరుకుల సంఘం నాయకులు సంగడాల వెంకట రమణ కాకినాడ జిల్లా అధ్యక్షులు, భారత్రి మాచరయ్య కాకినాడ జిల్లా సెక్రటరి, అమలదాసు నాగేశ్వరరావు పిఠాపురం అధ్యక్షులు, సింగం రవి కాకినాడ జిల్లా ముఖ్య సలహా దారులు, భారతి నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, గాడా దుర్గ కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షులు, అమలాదాను వెంకట లచ్చన్న ట్రెజరర్, అమలదాసు వీరరాఘవ వైస్ ప్రెసిడెంట్, సింగం బాజ్జి అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం లో ఆషాడ శుద్ధ తొలిఏకాదశి

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ, ఆలయ ధర్మకర్త తలారి సౌమ్య తలారి తేజ**

**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** కసాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాత్రి దేవస్థానం నందు తొలి ఏకాదశి పురస్కరించు కొని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక తులసి దళాలతో విష్ణు సహ స్రనామావళి పూజా కార్యక్రమంలో తలారి శకుంతల మ్మ తలారి సౌమ్య తలారి తేజ దంపతులు పాల్గొనడం జరిగింది. ఆలయ అర్చకులు చెన్నకేశవ స్వామి రాకేష్ స్వామి భక్తుల చేత పూజా కార్యక్ర మం నిర్వహించారు. చెన్న కేశవస్వామి మాట్లాడుతూ ఆషాడ శుద్ధఏకాదశి దీనినే శయన ఏకాదశి అంటారు తొలి ఏకాదశి నుంచి కార్తీక మాసంలో వచ్చే ప్రబోధిని ఏకాదశి వరకు అంటే 4 నెలలపాటు శ్రీ మహావిష్ణువు పాల సముద్రంలో శేష తల్పం మీద శయనించి యోగ నిద్రలో ఉంటారని విష్ణు పురాణం చెబుతుంది. తొలి ఏకాదశి రోజున స్వామి వారిని



పూజించిన ధ్యానించిన అశ్వమేధ యాగం చేసిన పుణ్యఫలం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. శ్రీశ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి నిత్య ప్రసాద వితరణ ఈరోజుకి 1265వ రోజు ప్రతినిత్యం వందలాది మంది వచ్చి అన్న ప్రసాద న్ని స్వీకరిస్తుంటారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం నిత్య అన్నదానంలో అందరూ భాగస్వాములు కావాలని మీ



వంతు దేవస్థానానికి అన్నదానానికి విరాళాలు అందించి శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని మనవి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ వ్యవస్థాపకులు కుటుంబ సభ్యులు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు దేవస్థానం సిబ్బంది, అన్న దాన సేవకులు పాల్గొన్నా రు.

## రైతుల మార్కెట్ యార్డ్ స్థలంలో టీడీపీ కార్యాలయ నిర్మాణం ఏంటి? తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము

**– మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి**

**నంద్యాల:జులై=25 ప్రజాజ్యోతి** నూనెపల్లె మార్కెట్ యార్డ్‌లో 2 ఎకరాల కేటాయింపుపై తీవ్ర అభ్యంతరం!

**ఎకరాకు నెలకు 83 రూపాయల చొప్పున 33 ఏళ్లకు 2 ఎకరాలు లీజుకివ్వడం దుర్మార్గం:**

ప్రభుత్వ స్థలాలను పార్టీలకు కట్టబెడితే ఊరుకోం.. రైతుల తరఫున న్యాయపోరాటం చేస్తాం రైతుల సంక్షేమానికి కేటాయించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ స్థలంలో అధికార టీడీపీ పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను ప్రజా ప్రయోజనాలకు, రైతుల అభివృద్ధికి ఉపయోగించాలే తప్ప.. రాజకీయ పార్టీ స్వప్రయోజనాలకు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నంద్యాల నూనెపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు చెందిన స్థలాన్ని టీడీపీ కార్యాలయానికి కేటాయించడంపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్‌కు సంబంధించి మొత్తం 11 ఎకరాల స్థలం ఉండగా, అందులో 2 ఎకరాలను ఏటా ఎకరాకు కేవలం 83 రూపాయల చొప్పున 33 సంవత్సరాల సుదీర్ఘ లీజుకు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని




విమర్శించారు. భవిష్యత్తులో రైతుల అవసరాలు, మార్కెట్ విస్తరణ, మౌలిక వసతుల కల్పనకు ఈ స్థలం ఎంతగానో ఉపయోగపడుతుందని.. అలాంటి విలువైన స్థలాన్ని ఒక రాజకీయ పార్టీకి కట్టబెట్టడం ఏంటని ఆయన నిలదీశారు. తమకు పార్టీ కార్యాలయాల ఏర్పాటుపై ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వ స్థలాల్లో వాటిని ఏర్పాటు చేయడాన్ని మాత్రమే తీవ్రంగా నిరసిస్తున్నామని స్పష్టం చేశారు. కూటమి నాయకులు ఇప్పటికైనా పునరాలోచించి, ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం, వారి సంక్షేమం కోసం తమ వంతుగా న్యాయపోరాటం చేస్తామని శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హెచ్చరించారు.

## కేవీకే బనవాసిలో రైతులకు కేడీఎస్ 753 సోయాచిక్కుడు విత్తనాల పంపిణీ

**– డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి**

**ఎమ్మిగనూరు, జులై 25(ప్రజాజ్యోతి ):** ఐసీఏఆర్--కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), బనవాసిలో ఎంపిక చేసిన రైతులకు కేడీఎస్–753 సోయాచిక్కుడు విత్తనాలను పంపిణీ చేసిన డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి. ఈ కార్యక్రమం పైలట్ ప్రాజెక్ట్ ఆన్ క్రాప్ డైవర్సిఫికేషన్ కింద ఆర్ఏఆర్ఎస్, మారుటేరు మరియు వారి సహకారంతో నిర్వహించబడింది. ఈ సంద ర్భంగా కేవీకే బనవాసి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కె. రాఘ వేంద్ర చౌదరి మాట్లాడుతూ, కేడీఎస్–753 సోయాచిక్కుడు రకం జూన్ నుండి జూలై చివరి వరకు విత్తుకోవడానికి అనుకూలమని తెలిపారు. ఈ రకం పంట కాలవ్యవధి 90--100 రోజులు ఉండి, సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఎకరానికి 11--12 క్వింటాళ్ల దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. రైతులు ఎకరానికి 25 కిలోల విత్తనాన్ని ఉపయో గించాలని, విత్తే ముందు ట్రైకోడెర్మా విరిడేను కిలో విత్తనానికి 10 గ్రాముల చొప్పున విత్తన శుద్ధి చేయడం వల్ల విత్తనం



మరియు నేల ద్వారా వ్యాపించే తెగుళ్లను సమర్థవం తంగా నివారించవచ్చని వివరించారు. అలాగే, సోయాచిక్కు డు ఒక నత్రజని స్థిరీకరణ (నైట్రోజెన్ ఫిక్సింగ్ ) పంట కావడంతో అధిక మోతాదులో నత్రజని ఎరువులు అవసరం ఉండవని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు సోయాచి క్కుడు పంట లో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియో గం, కలుపు నివారణ, పురుగు--తెగుళ్ల సమగ్ర నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

## ధస్తావేజు లేఖరుల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మద్దతు!

**జీఓ నెంబర్ 396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్.**

**సమ్మె విరమణపై కూటమి నాయకుల ఒత్తిళ్లను తప్పుపట్టిన శిల్పా రవి రెడ్డి**



**నంద్యాల:జులై=25 ప్రజాజ్యోతి** నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ధస్తావేజు లేఖరుల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి నేడు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ధస్తావేజు లేఖరుల సంఘం పిలుపు మేరకు ఈ నెల 20 నుంచి 31 వరకు చేపట్టిన 'పెన్ డౌన్' నిరసనలో ఆయన పాల్గొని వారి డిమాండ్లకు మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీఓ నెంబర్ 396ను వెంటనే రద్దు చేయాలని ధస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం బాధ్యతాయుతంగా ధస్తావేజు లేఖర్ల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. సమ్మె విరమించాలని లేఖరుల సంఘ అధ్యక్షుడిపై నాయకులు ఒత్తిడి తెచ్చి బలవంతపెట్టడం సరికాదని విమర్శించారు. ప్రభుత్వం తమకు అనుకూలంగా లేకపోతే కేసులు పెట్టి వేధించే సంస్కృతికి స్వస్తి పలకాలన్నారు. డాక్యుమెంట్ రైటర్ల సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి నాయకులు స్పందించాలని కోరారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే ధస్తావేజులేఖర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా ధస్తావేజులేఖరుల సంఘం ప్రతినిధులు, స్టాంప్ వెండర్స్ పాల్గొన్నారు.

# వెంటనే నమోదు చేసుకోవాలి

**– జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్**

**తాళ్లపూడి/రాజమహేంద్రవరం , జూలై 25, ప్రజాజ్యోతి న్యూస్** రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు (ఏపీఎంబి) మరియు యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్ఫేస్ ప్లాట్ఫారమ్ (యుఎల్ఐపి) సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన 'ఏపీ ట్రాన్స్పోర్ట్ కనెక్ట్' మొబైల్ యాప్ ద్వారా రాష్ట్రంలోని లారీ యజమానులు, ట్రాన్స్పోర్ట్ ఆపరేటర్లు, ఫ్లీట్ ఓనర్లు, రైతులు, వ్యాపారులు, పరిశ్రమలు, ఫ్రైట్ ఫార్వార్డర్లు, వాహన యజమానులు, డ్రైవర్లను ఒకే డిజిటల్ లాజిస్టిక్స్ వేదికపైకి తీసుకురావడం లక్ష్యమని తూర్పుగోదావరి జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ వేదిక జాతీయ లాజిస్టిక్స్ వ్యవస్థతో అనుసంధానమై రవాణారంగంలో పారదర్శకత, వేగం, సామర్థ్యం, సౌలభ్యాన్ని పెంపొందించేలా రూపొందించబడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ను దేశంలోనే ప్రముఖ లాజిస్టిక్స్ హబ్గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సమగ్ర డిజిటల్ యాప్ను అందుబాటు లోకి తీసుకువచ్చిందని తెలిపారు. రాష్ట్రంలోని రైతులు, వ్యాపారులు, పరిశ్రమలు, ట్రాన్స్పోర్టర్లు, ఫ్రైట్ ఫార్వార్డర్లు, వాహన యజమానులు, డ్రైవర్లు ఈ యాప్లో నమోదు చేసుకుని విస్తృతంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ యాప్ ద్వారా రోడ్డు, రైలు, విమాన, సముద్ర రవాణా వ్యవస్థల మధ్య సమన్వయం పెరిగి సరుకు రవాణా మరింత వేగవంతం, పారదర్శకం, తక్కువ ఖర్చుతో కూడినదిగా మారుతుందని తెలిపారు. డేటా ఆధారిత లాజిస్టిక్స్ వ్యవస్థ అభివృద్ధికి ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

**యాప్ ప్రధాన ప్రయోజనాలు**

వాహనాలు, డ్రైవర్ల డిజిటల్ నమోదు, ధృవీకరణ.
డ్రైవింగ్ లైసెన్స్, పర్మిట్, పీయూసీ తదితర చట్టబద్ధ పత్రాల ధృవీకరణ.
సరుకు రవాణా ఆర్డర్ల సృష్టి, నిర్వహణ, ట్రాకింగ్.
ఇంధన, టోల్ వ్యయాలను తగ్గించే ఉత్తమ మార్గాల సూచన. ఖాళీగా తిరిగి వెళ్తున్న ట్రక్కులకు రిటర్న్ లోడ్ల అనుసంధానం.
రోడ్డు, రైలు, విమాన, సముద్ర మార్గాల్లో సరుకు రవాణా రియల్టైమ్ ట్రాకింగ్. జీపీఎస్ ఆధారిత వాహన పర్యవేక్షణ.
ధృవీకరించిన డ్రైవర్ల డేటాబేస్. ఫ్లీట్ మేనేజ్మెంట్, రవాణా విశ్లేషణ కోసం డాష్బోర్డ్ సదుపాయాలు.

**గోప్యతకు అత్యధిక ప్రాధాన్యం**

వినియోగదారుల వ్యక్తిగత సమాచారం పూర్తిగా సురక్షితంగా ఉంటుందని జిల్లా రవాణా అధికారి స్పష్టం చేశారు. ఈ యాప్ కేవలం వాహనాలు, లోడ్లు, రవాణా సేవలను అనుసంధానం చేసే అధికారిక డిజిటల్ వేదిక మాత్రమేనని తెలిపారు. వ్యక్తిగత కదలికలను పర్యవేక్షించడం, వినియోగదారుల సమాచారాన్ని మూడో పక్షాలకు విక్రయించడం లేదా పంచుకోవడం జరగదన్నారు. జీపీఎస్ సమాచారాన్ని రవాణా సేవల నాణ్యత మెరుగుదల, షిప్మెంట్ ట్రాకింగ్, రిటర్న్ లోడ్ మ్యాచింగ్ వంటి సేవల కోసంమాత్రమేవినియోగిస్తామని వివరించారు. అందరికీ ప్రయోజనంఈ యాప్ ద్వారారైతులు, తయారీదారులు, వ్యాపారులు, ట్రాన్స్పోర్టర్లు, డ్రైవర్లందరికీ ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. రవాణా ఖర్చులు తగ్గడం, ఖాళీ ట్రిప్పులు తగ్గడం, సమయపాలన మెరుగుపడడం, పారదర్శకత పెరగడం, రాష్ట్రంలో సమర్థవంతమైన లాజిస్టిక్స్ వ్యవస్థ ఏర్పడేందుకు ఈ యాప్



దోహదపడుతుందని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని రైతులు, పరిశ్రమలు, ట్రాన్స్పోర్ట్ ఆపరేటర్లు, వాహన యజమానులు, డ్రైవర్లు, వ్యాపార వర్గాలు 'ఏపీ ట్రాన్స్పోర్ట్ కనెక్ట్' యాప్లో నమోదు చేసుకుని ప్రభుత్వ డిజిటల్ సేవలను సద్వినియోగంచేసుకోవాలని జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ విజ్ఞప్తి చేశారు

# రైతు సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం గద్దె దిగాలి

**–వైసీపీ పిఠాపురం ఇన్చార్జ్ గీత**

**–రైతులతో కలసి ఏకే మల్లవరంలో నిరసన**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు,(ప్రజా జ్యోతి)** కూటమి ప్రభుత్వం రైతు సమస్యలను పట్టించుకోవడం లేదని వైసీపీ పిఠాపురం ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్ మండిపడ్డారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు శివారు ఎకె మల్లవరం రోడ్డులోని కొత్త కాలువను శనివారం ఆమె పరిశీలించారు. నీరు లేక అడుగంటిన కొత్త కాలువలోకి దిగి రైతులతో కలిసి గంట పాటు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు, నాయకులు తక్షణం పిబిసి,ఏలేరు ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నారు మడులకు నీరు ఇవ్వాలని గొంతెత్తారు. ఈ సందర్భంగా గీతం మాట్లాడుతూ రైతులకు నీరు అందివ్వలేని ప్రభుత్వం గద్దెదిగాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు సరఫరా చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ను రెండుసార్లు కలిసి పిఠాపురం నియోజకవర్గ రైతులకు పీబీసీ, ఏలేరు నీటిని విడుదల చేయాలని కోరామన్నారు. ఇరిగేషన్, వ్యవసాయశాఖ అధికారులకు ఎప్పటికప్పుడు సమస్యను వివరించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం తీరులో ఎటువంటి మార్పు రాలేదన్నారు. ఒకవైపు వ్యవసాయ అధికారులు నెల రోజుల నుంచి నారుమడులు వేయాలని ప్రచారాలు చేశారన్నారు. ఇప్పుడు తీరా నాడుమడులు వేసిన తర్వాత ఇరిగేషన్ అధికారులు నీరు లేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. రైతులంటే ప్రభుత్వానికి చులకనగా కనిపిస్తున్నారని,రైతులు



కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కూలిపో తాయని హెచ్చరించారు. రైతులకు కనీసం నారుమడులు తడపడానికి కూడా నీరు లేకుండా పోయిందన్నారు. పశువులు తాగడానికి కూడా నీరు లేకపోవడంపై ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అతివృష్టి సమయాల్లో ముంపుకు గురి కావడం,కరువు సమయాల్లో ఎండిపోవడం నియోజకవర్గ రైతులకు శాపంగా మారిందన్నారు. ఏలేరులో నీటిని ఏమి చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసలు ఏ ఏ ప్రాంతాలకు నీటిని విడుదల చేస్తున్నారో స్పష్టత ఇవ్వాలని గీత డిమాండ్ చేశారు. పిఠాపురం ప్రాంతానికి నీటి సరఫరా జరుగుతుందా లేదా అన్న విషయం రైతులకు తేల్చి చెప్పాలన్నారు. రైతులకు నష్టం జరిగితే చూస్తూ ఊరుకు నేది లేదని,అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామ న్నారు ప్రభుత్వంలో మార్పు రాకపోతే రైతులతో కలిసి చలో ఏలేరు కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి రైతాంగానికి సాగునీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



గొల్లప్రోలు జడ్పిటిసి వులవకాయల నాగలోవ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు అరిగెల రామయ్య దొర, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు గొల్లపల్లి నానాజీ, పిఠాపురం పట్టణ అధ్యక్షులు రావుల మాధవరావు, నియోజక వర్గం బూత్ కన్వీనర్ కొతేం దత్తుడు,ఎకె మల్లవరం మాజీ సర్పంచ్ అరిగెల మణిబాబు,రాష్ట్ర నాయకులు కడిమి శెట్టి కుమార భాస్కరరెడ్డి ములికే సత్యనారాయణ, ఓరుగంటి చక్రి, చేబ్రోలు,ఏకే మల్లవరం పార్టీ అధ్యక్షులు పుప్పాల బాబులు, శ్రీహరి, ఎంపీటీసీ తుమ్మలపల్లి ఈశ్వరరావు, కందా బాబ్జి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఏడిది నరేష్, బీసీ సెల్ అధ్యక్షుడు నూజివీడు సూర్య,సోషల్ మీడియా అధ్యక్షుడు ఓరుగంటి సత్యనూకరాజు,ప్రచార కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి ప్రసాద్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణార్జున, జిల్లా కార్యదర్శి కర్రి రాంబాబు, యూత్ కార్యదర్శి ఓరుగంటి రవి, పార్టీ నాయకులు సోమరౌతు సూర్యనారాయణ, అప్పన్న దొర, పినక కూటన్న,ఎలమంచిలి గంగారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ పై సుమోటో గా కేసు నమోదు చేయాలి

**బూటు కాలితో తొక్కి విద్యార్థి చేయి విరగొట్టిన నరరూప రాక్షసుడుపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి**

**ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సిఐ వెంకటేశ్వరరావు గారికి ఫిర్యాదు**

**నంద్యాల( బేతంచర్ల) ప్రజాజ్యోతి:జులై=25** బేతంచర్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఈనెల 16వ తేదీన అత్యంత క్రూరంగా అమానవీయంగా విద్యార్థి చెయ్యిని బూటు కాలితో తొక్కి విరగొట్టిన ప్రిన్సిపల్ సురేష్ బాబు పై తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సమితుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా కోశాధికారి ఉదయ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మధు లు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రులు రక్తాన్ని చెమటగా మార్చి కూలి పని చేసుకుని మేము పడిన కష్టం మా పిల్లలు పడకూడదని వాళ్ళ శక్తికి మించి విద్యార్థి భవిష్యత్తు బాగుంటుందని నారాయణ ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తే వాళ్ల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని విద్యార్థులపై తన మానసిక ఆనందం కోసం విద్యార్థులను అత్యంత మానవీయంగా వాసివికంగా దాడి చేస్తూ, శారీరకంగా, మానసికంగా హింసిస్తూ తన మానసిక ఆనందాన్ని పొందుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈనెల 16వ తేదీన ఎలాంటి తప్పు చేయకుండానే విద్యార్థిని తన బూటికాలితో అత్యంత పాశవీకంగా నరరూప రాక్షసుడు మాదిరిగా ప్రవర్తించి విద్యార్థి చేయి విరగొట్టడం జరిగిందని దాన్ని కప్పిపుచ్చు



కోవడం కోసం విద్యార్థిని వారి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసి ప్రలోభ పెట్టి విద్యార్థితో తప్పుడు ఆరోపణలు చేపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు దాడిపై స్పందించాల్సిన స్థానిక ఎంఈఓ సోమశేఖర్ లొంగిపోయి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు శ్రీ నారాయణ పాఠశాలలో భవిష్యత్తులో మరో విద్యార్థికి ఇలాంటి దాడులు, అన్యాయం జరగకుండా ఉంటుందా అని సూటిగా ప్రశ్నించారు కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఎస్పీ , డీఈవో తక్షణమే స్పందించి సుమోటోగా క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు శశి, సాయి, రాజా రమేష్, గణేష్, మధుమనోజ్, భాస్కర్, ఎల్ల కృష్ణ, విజయ్, గౌరీ ఉదయ్, దేవరాజు, శివ, హమ్మిద్, మహబూబ్,తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**– బాల వికాస్ విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం లచ్చయ్యపేట గ్రామంలో బోయిన చంద్రమౌళి ,యూత్ ,బాలవికాస్ పిల్లలు ,గ్రామస్తులు అందరూ కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల 100 మొక్కల్ని నాటారు. మొక్కలను నాటడమే కాకుండా వారి పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా తెలియ జేశారు. ప్రకృతిని పరిరక్షించాలంటే ప్రతీ ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సత్య సాయి సేవా సమితి సభ్యులు తెలిపారు. బాల వికాస్ విద్యార్థుల్లో సేవా భావం సామాజిక బాధ్యత ప్రకృతి పట్ల ప్రేమ పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.

## గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం కోసం సిబ్బందిని నియమించాలని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని కోరిన డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్లు జూలై 25 (ప్రజా జ్యోతి):** శనివారం గుంతకల్కు విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పత్తి హిమబిందు మర్యాదపూ ర్వకంగా కలిసి శుభాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ తో కలిసి అల్పాహారం స్వీకరించిన గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమై న నర్సింగ్ సిబ్బందని తక్షణమే నియమించాలని మంత్రిని కోరారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకునేలా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## నేతన్న భరోసా ఆమోదం ముఖ్యమంత్రి చితపటాలకు పాలాభిషేకం



**ఎమ్మిగనూరు, జులై 25 (ప్రజా జ్యోతి ):** కూటమి ప్రభుత్వ అధినాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నేతన్న భరోసా పథకం ద్వారా మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి రూ. 25,000 ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన సందర్భంగా, ఈరోజు ఎమ్మిగనూరులోని పద్మశాలి కళ్యాణ మండపం లో రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్ కామార్తి మిన్నప్ప , పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు చేనేత విభాగ నాయకుల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ అధినాయకుల చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నేతన్న భరోసా పథకం ద్వారా ప్రతి అర్హత కలిగిన మగ్గం ఉన్న చేనేత కుటుంబానికి రూ. 25,000 ఆర్థిక సహాయం అందించడం చేనేత రంగానికి గొప్ప ఊతమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి, శాసనసభ్యులు డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, చేనేత కార్మికులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సహాయం అందించడంలో ముందుంటున్న: జయన్న

**గుంతకల్లు జూలై 25 (ప్రజా జ్యోతి):** పట్టణంలో ఆర్టీసీ బ స్టాండ్ సమీపంలోని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న కురుగుంట గురుకుల కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా కళాశాల లో అత్యుత్తమ మార్కులు సాధించిన అనూరాధ అనే



అమ్మాయి కు రెండు వేల రూపాయలు కళాశాల ప్రిన్సిపాల్ జి. విజయలక్ష్మి మరియు రిటైర్డ్ అధ్యాపకులు శ్రీనివాస చౌదరి చేతులు మీదుగా బహుమతి అందిస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థికి మనో ధైర్యాన్ని ఇస్తూ బాగా చదువుకుని ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయి కి చేరుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఏదైనా అవసరం ఉంటే నా శక్తి మేరకు సహాయం చేయడానికి నేనెప్పుడూ సిద్దంగా ఉంటానని జయన్న తెలిపారు.

## దళిత కాలనీలలో ప్రభుత్వ నిర్లక్ష్యం విడనాడాలి... కెవిపిఎస్



**గుంతకల్లు జులై 25 (ప్రజా జ్యోతి):** సామాజిక శంఖారావం అధ్యయన యాత్రలో భాగంగా శనివారం గుంతకల్లు కెవిపిఎస్ కమిటీ ఆధ్వర్యంలో కసాపురం, దోసలడికి గ్రామ దళిత వాడలను పర్యటించి వారి సమస్యలను తెలుసుకోవ డం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకులు బి.శ్రీనివాసులు, పట్టణ నాయకులు మారుతి ప్రసాద్, మరియు ఈ యాత్రకు మద్దతు ఇచ్చిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే.ఎల్ స్వామిదాస్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి ఇప్పటికీ 80 సంవత్సరాలు అవుతు న్న ఇంకా అంటరానితనం, కుల వివక్ష పూర్తిగా నశించ లేదు. దళితులను, దళిత మహిళలను ఇప్పటికీ చిన్న చూపు చూస్తున్నారు. కసాపురం గ్రామంలో దళితులకు కేటాయించిన స్మశానవాటికలో ప్రైవేట్ వ్యక్తులు గుంతలు తవ్వి మట్టిని విక్రయిస్తున్నారు. బోరు వేశారు కానీ ఇంతవ రకు మోటారు, ట్యాంకు ఏర్పాటు చేయలేదు, స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించి బోరు కు స్పాట్ డెలివర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని అలాగే స్మశాన వాటికలో ఎర్రమ్మట్టి దొంగలను కఠినంగా శిక్షించా లని కసాపురం దళితవాడ ప్రజలు అధ్యాయన బృందం దృష్టికి తీసుకురా వడం జరిగింది. అలాగే దోసలడికి గ్రామంలో దళితులకు ప్రత్యేక శ్మశానం లేదు వంకలో పూడ్చుతు న్నారు. ఈ కారణంగా వర్షం వస్తే చనిపోయిన వారి శవాలు బయటపడుతు న్నాయి దోసలడికి గ్రామం లో దళితులకు స్మశాన వాటిక స్థలం కేటాయించాల న్నారు. చాలామందికి సొంత ఇంటి స్థలం లేదు, వ్యవసాయ భూములు లేవు. కసాపురం గ్రామంలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇల్ల నిర్మాణం పూర్తి కాలేదు ఇక్కడ ఇల్లు పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించా లని గ్రామ ప్రజలు కోరుతు న్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ నాయకు లు కసాపురం రమేష్, ప్రసాద్, నంజుండప్ప, కసాపురం రైతు సంఘం నాయకులు జక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా బీజేపీకి చెంపపెట్టు: సీపీఐ



**కూనవరం, జులై 25,ప్రజా జ్యోతి** నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం బీజేపీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, ఇది ఆ పార్టీకి చెంపపెట్టు లాంటిదని సీపీఐ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ గుజ్జా మోహన్ రావు విమర్శించారు.నీట్ పరీక్షలో 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడిందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేసేందుకు బలప్రయోగం చేయడమే కాకుండా, ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని విమర్శించారు.దేశంలో పెట్రోల్ ధరలు, రూపాయి విలువ పతనం, అవినీతి, మత విద్వేషాలు, మహిళలపై దాడులు పెరిగాయని పేర్కొంటూ బీజేపీ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. యువత ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమని అన్నారు.అలాగే, విద్యార్థుల సమస్యలపై స్పందించకుండా కొన్ని జాతీయ, ప్రాంతీయ మీడియా సంస్థలు ఇతర అంశాలకే ప్రాధాన్యం ఇవ్వడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సీపీఐ హర్షం వ్యక్తం చేసినట్లు గుజ్జా మోహన్ రావు తెలిపారు.

## మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం చేసిన కౌతాళం వైసీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి



**కౌతాళం జూలై 25 ప్రజా జ్యోతి** కౌతాళంలో వైఎస్ఆర్సిపి మాజీ వాలంటరీ అయిన సిద్దు వాళ్ళ అవ్వ శనివారం రోజున ఉదయం చనిపోవడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లద ఆచారి వెంటనే స్పందించి మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం చేశాడు. కుటుంబానికి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో పూజారి లింగ,బెస్త నాగరాజు, ఉమాపతి మహేంద్ర,మమ్మద్,రాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్రమ్మకు నీళ్లు వదలండి సార్



**కౌతాళం జూలై 25 ప్రజా జ్యోతి** తుంగభద్ర నది మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం నదితీరా గ్రామంలో " ఒకప్పుడు ఉప్పొంగి ప్రవహించిన తుంగభద్రమ్మ నేడు నీళు లేక ఎడారిలా మారింది."తాగునీటి కోసం వలస పక్షులు కూడా నదిలోకి చేరుతున్న దయనీయ పరిస్థితి నీరు లేక నారు మడులు ఎండిపోతున్నాయి అంటించిన వరి పంటలు ప్రాణాపాయంలో ఉన్నాయి.పంటను కాపాడుకోవడానికి రైతన్నలు రాత్రింబవళ్లు ఆందోళనతో గడుపుతున్నారుమంత్రాలయం వంటి పుణ్యక్షేత్రంలో కూడా తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు నదీతీర గ్రామాల్లో ప్రజలకు, పశువులకు తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది."ప్రభుత్వం వెంటనే స్పందించి జలాశయ అధికారులతో సమన్వయం చేసి తుంగభద్ర నుంచి నీటి విడుదల చేపట్టాలి"నీరు రైతు హక్కు...నీరు ప్రజల జీవనాధారం. "తుంగభద్రకు వెంటనే నీరు విడుదల చేయండి... రైతన్నను, ప్రజలను కాపాడండి"

# సమస్యలపై 'కమిషనర్' మార్క్ యాక్షన్

**రంగంలోకి దిగిన నూతన కమిషనర్ దివిజా సంపతి..**

**వార్డుల పర్యటనలో తక్షణ సమస్యల పరిష్కారం!**

**కమిషనర్ దివిజా సంపతి నేతృత్వంలో పట్టణంలో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు పరుగులు పెడుతున్నాయి**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు(ప్రజా జ్యోతి)ప్రతినిధి. బోర శివారెడ్డి.**గొల్లప్రోలు పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా గురువారం అత్యంత బాధ్యతాయుతంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన దివిజా సంపతి , పట్టణ ప్రగతిపై ప్రత్యేక నజర్ పెట్టారు. బాధ్యతలు తీసుకున్న వెంటనే కార్యాలయానికే పరిమితం కాకుండా, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు శనివారం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా పట్టణంలోని 6, 7, 8 వార్డులలో ఆమె ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

**క్షేత్రస్థాయిలో పరిశీలన -- ప్రజలతో ముఖాముఖి:**
ఆయా వార్డుల్లోని డ్రైనేజీ వ్యవస్థను, పారిశుద్ధ్య పనులను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం వార్డు ప్రజలతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. నిత్యం పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరుగుతున్నాయా? చెత్త సేకరణ సమయానికి జరుగుతుందా? అని ప్రజలను అడిగి ఆరా తీశారు. ఉన్నతాధికారి స్వయంగా తమ వీధుల్లోకి వచ్చి సమస్యల గురించి అడగడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

**క్షణాల వ్యవధిలో వీధిలైట్ల సమస్య పరిష్కారం --**
పర్యటన సందర్భగా 6, 7, 8 వార్డుల ప్రజలు తమ ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగడం లేదని, రాత్రి వేళల్లో చీకటిగా ఉంటోందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించిన ఆమె, ఏమాత్రం ఆలస్యం చేయకుండా అక్కడికక్కడే సంబంధిత విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన సిబ్బంది క్షణాల వ్యవధిలో పాడైపోయిన వీధిలైట్లకు రిపేర్లు చేసి, అవి వెలిగేలా చేశారు. సమస్య చెప్పిన వెంటనే, కంటి ముందే పరిష్కారం చూపిన కమిషనర్ తక్షణ నిర్ణయాధికారాన్ని, ప్రజాపక్షపాత వైఖరిని వార్డు ప్రజలు వేనోళ్ల పొగిడారు. 'ఆమె రాకతో మా వార్డుల రూపురేఖలు మారుతాయనే నమ్మకం కలిగింది' అంటూ స్థానికులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.పట్టణ పారిశుద్ధ్యంలో ఎక్కడా రాజీ పడేది లేదని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నగర పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా కమిషనర్ దివిజా సంపతి స్పష్టం చేశారు. ఈ పర్యటన విశేష కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు పారిశుద్ధ్య విభాగం ఇన్‌స్పెక్టర్ ఇన్‌చార్జ్ కేర్ రఘు ప్రసాద్ , నగర పంచాయతీ సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి గొల్లప్రోలును సుందరంగా తీర్చిదిద్దాలని కమిషనర్ ఆదేశించారు.

# రాజకీయ కక్షలతోనే శిల్పా సేవాసమితి కార్యక్రమాలకు అడ్డంకులు

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి..**

**నంద్యాల:జులై=25ప్రజాజ్యోతి** నంద్యాలలో కూటమి నేతలు కేవలం రాజకీయ కక్షలతోనే 'శిల్పా సేవా సమితి' నిర్వ హిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. శిల్పా సేవా సమితి కార్యాలయంలో శిల్పా మహిళా సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 122 మంది మహిళా లబ్ధిదారులకు 22.10 లక్షల విలువైన రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ....టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్ శిధిలావస్థలో ఉన్న షాపులను ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తీసుకుని, 1 కోటి రూపాయలు సొంత నిధులతో మరమ్మతులు చేపట్టి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. అక్కడ నిర్వహిస్తున్న శిల్పా సహకార సూపర్ మార్కెట్, శిల్పా మహిళా బ్యాంక్, నంది రైతు సహకార్ సేవా కార్యక్రమాలను దురుద్దేశంతోనే అడ్డుకుని షాపులను ఖాళీ చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా నంద్యాల పేద ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న శిల్పా కుటుంబంపై కక్ష సాధింపు చర్యలకు దిగడం వల్ల అంతిమంగా పేద ప్రజలకే నష్టం జరుగుతోందన్నారు. శిల్పా సహకార సూపర్ మార్కెట్‌లో పనిచేస్తున్న 40 మంది ఉద్యోగులను రోడ్డున పడేసి, ఇప్పుడు వారికి ఉద్యోగాలు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ కళ్యాణ మండపాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం వల్ల పేదలకు తీవ్ర భారం పడిందన్నారు. శిల్పా సేవా సమితి నిర్వహణలో 5వేలు మాత్రమే బాడుగ ఉండేదని, నేడు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత 1లక్షా,50వేలు చెల్లించాల్సి వస్తోందని, ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. నూనెపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు చెందిన అత్యంత విలువైన రెండు ఎకరాల స్థలాన్ని నెలకు కేవలం 83 రూపాయలకు లీజు చొప్పున 33 సంవత్సరాలకు జిల్లా పార్టీ కార్యాలయానికి అప్పనంగా కేటాయించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. స్వప్రయోజనాలు, పార్టీ అవసరాల కోసం రైతుల స్థలాన్ని కేటాయించడం సరైనది కాదన్నారు. ఖాళీ చేయించిన శిల్పా




మహిళా సహకార్ బ్యాంక్‌ను త్వరలోనే పద్మావతి నగర్‌లో నూతనంగా ప్రారంభించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే వెల్లడించారు. చేతనైతే మంచి సేవా కార్యక్రమాలు చేయాలని, చేసేవారిని అడ్డుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార బ్యాంక్ మేనేజర్ హరిలీల, మహిళా ఖాతాదారులు మరియు శిల్పా సేవా సమితి సిబ్బంది పాల్గొన్నారు.

# బి.జె.పి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావుఆరోపణ

**- వైసీ.పీ, సీ.పీ.ఎంలముసుగులు తొలగిస్తాం జీవో నెంబర్ 3. పై గిరిజన ద్రోహం మీదే.**

**- బి.జె.పి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు.**

**అనంతగిరి మండలం. జూలై 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం .గిరిజన రిజర్వేషన్ల జీవో నెం. 3.పై మాట్లాడే నైతిక హక్కు వైఎస్ఆర్ కాంగ్రెస్, సీ.పీ.ఎం పార్టీలకు లేదని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు ఒక ప్రకటనలో విమర్శించారు. గిరిజన సంక్షేమానికి, 1/70. భూ బదలాయింపు చట్టం కట్టుదిట్టమైన అమలుకు బీ.జే.పీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ.. గతంలో జీవో నెం. 3కి వ్యతిరేకంగా కోర్టులో కేసు వేసింది సీ.పీ.ఎం మద్దతుదారుడేనని, ఆ కేసు ఖర్చుల కోసం సీ.పీ.ఎం అనుబంధ సంస్థ యూటీఎఫ్ నిధులు అందజేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో భద్రాచలంలో సీ.పీ.ఎం పార్టీ ఐదుసార్లు గెలిచినా, అక్కడ వందలాది ఎకరాల గిరిజన భూములు అన్యాక్రాంతమవుతుంటే ఆ పార్టీ నాయకులు మౌనం వహించారని మండిపడ్డారు. గిరిజనులను మభ్యపెట్టేందుకే సీ.పీ.ఎం పోరాటాల ముసుగులో నాటకాలు ఆడుతోందని ధ్వజమెత్తారు .వై.సీ.పీ తమపాలనలో సుప్రీంకోర్టులో గిరిజనుల పక్షాన సరైన వాదనలు వినిపించకపోవడం వల్లే కోర్టులో ప్రతికూల తీర్పు వచ్చిందని రాజారావు ఆరోపించారు. వై.సీ.పీ ప్రజాప్రతినిధులు కేవలం రాజకీయ లబ్ధి కోసం వీధుల్లో దొంగచాటు ఆందోళనలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. చట్టసభలను బహిష్కరించకుండా, రాబోయే వర్షాకాల సమావేశాల్లో అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీ వేదికలుగా గిరిజన సమస్యలపై గళం విప్పాలని ఆయన డిమాండ్ చేశారుకి వ్యతిరేకంగా కోర్టులో కేసు వేసింది సీపీఎం మద్దతుదారుడేనని, ఆ కేసు ఖర్చుల కోసం సీపీఎం అనుబంధ సంస్థ యూటీఎఫ్ నిధులు అందజేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో భద్రాచలంలో సీపీఎం ఐదుసార్లు గెలిచినా, అక్కడ వందలాది ఎకరాల గిరిజన భూములు అన్యాక్రాంతమవుతుంటే ఆ పార్టీ నాయకులు మౌనం వహించారని మండిపడ్డారు. గిరిజనులను మభ్య పెట్టేందుకే సీపీఎం పోరాటాల ముసుగులో నాటకాలు ఆడుతోందని ధ్వజమెత్తారు.వైసీపీ తన పాలనలో సుప్రీంకోర్టులో గిరిజనుల పక్షాన సరైన వాదనలు వినిపించకపోవడం వల్లే కోర్టులో ప్రతికూల తీర్పు వచ్చిందని రాజారావు ఆరోపించారు. వై.సీ.పీ ప్రజాప్రతినిధులు కేవలం రాజకీయ లబ్ధి కోసం వీధుల్లో దొంగచాటు ఆందోళనలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. చట్టసభలను బహిష్కరించకుండా, రాబోయే వర్షాకాల సమావేశాల్లో అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీ



వేదికలుగా గిరిజన సమస్యలపై గళం విప్పాలని ఆయన డిమాండ్ చేశారు

## ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**పొందూరు , జ్యోతి న్యూస్ :**ఆషాఢమాసం తొలి ఏకాదశి సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో ఎరుకల కాలనీలో ఏకలవ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకలవ్యుని చిత్రపటానికి మాజీ పారా మిలటరీ అధికారి గొర్లె సత్యారావు ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గొర్లె సూర్యారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను అభ్యసించాలనే కృషి పట్టుదల ఉంటే ఎంతటి అసాధ్యమైన లక్ష్యాన్నైన సాధించవచ్చునని తెలిపారు. గురువు ప్రత్యక్షంగా లేకపోయినా స్వయం కృషితో విద్యను సంపాదించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ఏకలవ్యుడి జీవితం ప్రతీ విద్యార్థికి ఆదర్శప్రాయమని తెలిపారు. విద్యార్థులు ఏకలవ్యుడిని స్ఫూర్తిగా తీసుకుని విద్యపై దృష్టి సారించాలని ,కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఎరుకల కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సప్పలమ్మ దేవత గుడి వద్ద ముళ్లపొదలను తొలగించిన ఐపార్సపల్లి గ్రామస్తులు





**కంబదూరు జూలై 25:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని ఐపార్సపల్లి గ్రామంలోని సప్పలమ్మ దేవత ఆలయ పరిసరాల్లో పెరిగిపోయిన ముళ్లపొదలను గ్రామస్తులు శ్రమదానంతో తొలగించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన గ్రామ యువకులు, పెద్దలు కలిసి పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఆలయ ప్రాంగణంలో పేరుకుపోయిన ముళ్లపొదలు, కలుపు మొక్కలను పూర్తిగా తొలగించి భక్తులు సులభంగా దర్శనం చేసుకునేలా మార్గాన్ని శుభ్రం చేశారు. గ్రామ అభివృద్ధితో పాటు దేవాలయాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామస్తులు తెలిపారు.గ్రామస్తుల ఈ సేవాభావాన్ని స్థానికులు అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని కోరారు.

## డ్రాఫ్ట్ రోల్ పక్రియ పైబూత్ లెవెల్ ఏజెంట్ల సమిక్షాసమావేశం



**కోవెలకుంట్ల:జులై=25 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణం వి,ఆర్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు యస్ఐఆర్ డ్రాఫ్ట్ రోల్ పక్రియ పై కోవెలకుంట్ల, సంజామల మండలాల వైఎస్సార్సీపీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి యస్ఐఆర్ పక్రియలో సమర్థవంతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ లందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్సీపీ ఏ కార్యక్రమాన్ని అప్పజెప్పిన విజయవంతం చేయాలని పిలుపు నిచ్చిన... మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అంబటి రవి రెడ్డి, పోచా వెంకటరామిరెడ్డి,అందె శ్రీనివాస రెడ్డి,గువ్వల రామకృష్ణ రెడ్డి, కానాల రవిరెడ్డి,చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,గుల్లదుర్తి నాగార్జున రెడ్డి,ముదిగేడు కంపమల్ల వెంకటేశ్వరరెడ్డి యంపిటీసీ సుదాకరరెడ్డి శేఖర్ రెడ్డి, లింగాల శేషి రెడ్డిరేవనూర్ హరినాథ్ రెడ్డి, ఎల్ఐసి రామసుబ్బారెడ్డి, మనోహర్ రెడ్డి,అక్బర్ భాష, దిల్క్ భాషా,దశరథ రామిరెడ్డి, ఎస్సీ బాబు,కోవెలకుంట్ల, సంజామల మండలాల బూత్ లెవెల్ ఏజెంట్లు

## నంద్యాల మార్కెట్ యార్డు పరిరక్షణ కోసం మహాసత్యాగ్రహ దీక్ష



**నంద్యాల:జులై=25 ప్రజాజ్యోతి** ఆర్ ఎఆర్ యస్ , నూనెపల్లె మార్కెట్ యార్డు పరిరక్షణకు నంద్యాలలో 'మహాసత్యాగ్రహం'.. హోరెత్తిన ఐక్య పోరాటం రైతుల భూముల్లో రాజకీయాలా? నంద్యాలలో భగ్గుమన్న ప్రజా సంఘాలు నంద్యాల మార్కెట్ యార్డ్ కాపాడుకుందాం: రైతన్నల పోరుబాట! రాజకీయ ఆకలికి రైతుల భూములు బలికావాల్సిందేనా? అఖిలపక్ష ఐక్యవేదిక నిలదీత! ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుంది: అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నంద్యాల మార్కెట్ యార్డు వద్ద నూనెపల్లె మార్కెట్ యార్డు పరిరక్షణ మరియు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (ఆర్ ఎ ఆర్ యస్ ) పరిరక్షణ కోసం మహాసత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమములో మాట్లాడుతున్న అఖిలపక్ష కో కన్వీనర్ జి. సోమన్న

## వైఎస్ఆర్ కడప జిల్లాలో పంటల బీమా నమోదు గడువు పొడిగింపు..!




**కడప, జూలై 25 :** జిల్లాలో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్డబ్ల్యూబీసీఐ ఎస్) కింద వేరుశెనగ, పత్తి, బత్తాయి, అరటి పంటలకు బీమా నమోదు గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెన్నూరు మండల వ్యవసాయశాఖ ఉపాధ్యక్షుడు యర్రసాని రెడ్డి శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పొడిగింపు రుణగ్రహీత (లోనీ), రుణేతర (నాన్-లోనీ) రైతులందరికీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్సీఐపీ పోర్టల్లో పెండింగ్లో ఉన్న పంటల బీమా నమోదును రైతులు తప్పనిసరిగా జూలై 31లోపు పూర్తి చేయాలని ఆయన సూచించారు. గడువు ముగిసిన తర్వాత బీమా నమోదు చేసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. జూలై 31లోపు నమోదు పూర్తి చేసుకున్న రైతులకు ఆగస్టు 1 నుంచి పంట బీమా రక్షణ అమలులోకి వస్తుందని వెల్లడించారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు నష్టం వాటిల్లిన సమయంలో బీమా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్న సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లాలోని అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువు ముగిసేలోపు పంటల బీమా నమోదు పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు....

# ఎటపాక మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకోవాలి

**పోలవరం ముంపు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి**

**స్థానిక సమస్యలపై మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం అందజేత**

**ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**

**టిడిపి రాష్ట్ర నాయకులు ముర్వా శ్రీనివాస్**

**ఎటపాక సొసైటీ ప్రెసిడెంట్ మాచినేని రాజేష్**



**ఎటపాక , జూలై 25 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకొని పోలవరం ముంపు బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , టిడిపి రాష్ట్ర నాయకులు ముర్వా శ్రీనివాస్ , సొసైటీ ప్రెసిడెంట్ మాచినేని రాజేష్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం నాడు పోలవరం జిల్లా రంపచోడవరం పర్యటనకు వచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను వారు మర్యాదపూర్వకంగా కలిసి ఎటపాక మండల సమస్యలను వివరించారు. మండల పరిధిలోని గౌరిదేవిపేట జిల్లా పరిషత్ హై స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం మూడు రూములతో టాయిలెట్స్ , ఇతర సదుపాయాలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత భవనాన్ని కూల్చివేసి దాని స్థానంలో కొత్త భవనం మంజూరు చేయాలని అందులో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని స్పెషలిస్టులను నియమించాలని అలాగే స్థానిక ఎస్సీ బాయ్స్ హాస్టల్ కు నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్లు మంజూరు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు నాయకులు దొంతు మంగేశ్వరరావు విన్నవించారు. అంతేకాకుండా ముమ్మిడివరం నందిగామ చలంపాలెం నల్లకుంట కృష్ణవరం గన్నవరం గ్రామాల భూములకు 2002 సంవత్సరంలో నోటిఫికేషన్ ఇచ్చారని ఈ క్రమంలో సర్వే చేసి ఆయా భూములకు నష్టపరిహారం ఇవ్వాలని నాయకులు కోరారు. ఎటపాక మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు వారు మీడియాకు తెలిపారు. మంత్రి నారా లోకేష్ బాబును కలిసిన వారిలో టిడిపి నెల్లిపాక క్లస్టర్ ఇంచార్జ్ ఏలూరు వెంకటేశ్వరరావు , తదితరులు ఉన్నారు.

# సయ్యద్ బాబా ఫరీద్ స్వాముల వారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి





**దర్గా పీఠాధిపతులు సయ్యద్ నూర్ బాబా సాహెబ్, సయ్యద్ ఖాదర్ బాబా**

**ఎమ్మిగనూరు, జులై 25(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని సిరాలదొడ్డి సబ్ స్టేషన్ వద్ద వెలసిన సయ్యద్ బాబా ఫరీద్ స్వాముల వారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దర్గా పీఠాధిపతులు సయ్యద్ నూర్ బాబా సాహెబ్, సయ్యద్ ఖాదర్ బాబా సాహెబ్, సర్ఫరాజ్ బాబా సాహెబ్ ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారి జయంతిని పురస్కరించుకుని కె.ఎస్.ఎస్.బీ ఫరీద్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దర్గా ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి యువత నుంచి విశేష స్పందన లభించింది. పలువురు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని పీఠాధిపతులు, సొసైటీ సభ్యులు అభినందించారు. అనంతరం దర్గా పీఠాధిపతులు, సొసైటీ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి సయ్యద్ నూర్ బాబా సాహెబ్ మాట్లాడుతూ.. సయ్యద్ బాబా ఫరీద్ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. బాబా ఫరీద్ స్వామి బోధనలు, ఆయన చూపిన సేవా మార్గం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. కులమతాలకు అతీతంగా మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కె.ఎస్.ఎస్.బీ ఫరీద్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, కె.ఎస్.ఎస్.బీ ఫరీద్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నంద్యాలలో మేఘన స్టడీ హాల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి...



**నంద్యాల:జులై=25 ప్రజాజ్యోతి** నంద్యాల పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినీ విద్యార్థుల కోసం మేఘన కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 'మేఘన స్టడీ హాల్'ను శనివారం వైభవంగా ప్రారంభించారు. నంద్యాల పట్టణంలోని టిటిడి రోడ్డు, జగన్ నెరవాటి హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ స్టడీ సెంటర్ను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రూప్స్, డిఎస్సి (డియస్ సి ), పోలీస్ కానిస్టేబుల్, యస్ ఐ ఆర్ ఆర్ బి , యస్ యస్ సి , బ్యాంకింగ్ వంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్తో పాటు, జునేట్, యంమ్ సెట్ వంటి ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ స్టడీ హాల్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇంటి వద్ద సరైన వసతులు లేక, చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరికీ మేఘన స్టడీ హాల్ ఒక వరప్రసాదం లాంటిదని, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ సాధనలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవం అనంతరం మేఘన కోచింగ్ సెంటర్ డైరెక్టర్ జయసింహ రెడ్డి మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఏకాగ్రతతో చదువుకోవడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రం ప్రతి గ్రామంలో కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**:- అలాగే కనకదాసు విగ్రహానికి ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర కురువ యువజన సంఘం అధ్యక్షులు శివరామ్**





**కౌతాళం, జూలై 25 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి నియోజకవర్గలో ప్రతి జిల్లా కేంద్రంలో రాష్ట్రమంతటా మాకుల ఆరాధ్య దైవమైన కనకదాసుల వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చిన రాష్ట్ర కురువ/కురుబ/కురుమ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కురువ శివారామ్ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర యువజన సంఘం నాయకుడిని మర్యాదపూర్వకం గా కలిసిన మంత్రాలయం కురువ నాయకులు మాజీ సర్పంచ్ రామాంజనేయులు అలాగే వారి బృందం.మంత్రాలయం పరిధిలో ఐరనగల్లు గ్రామంలో కనకదాసు విగ్రహ ప్రతిష్ఠ మరియు గుడి నిర్మాణం కొరకు తనవంతు సహాయం చేసారు,కనకదాసులు వారు మా కులం ఆరాధ్య దైవం ఆయన ఒక ప్రముఖ భక్తుడు,కవి, తత్వవేత్త మరియు సంగీత స్వరకర్త. భక్తి తత్వంతో పాటు కులమత భేదాలను వ్యతిరేకిస్తూ సంఘ సంస్కర్తగా గుర్తింపు పొందారు. సాహిత్యం కన్నడ భాషలో ఎన్నో భక్తి కీర్తనలు, ఉగాభోగాలు రచించారు.ఉడిపి కృష్ణుడు ఉడిపి శ్రీకృష్ణ మఠంలో స్వామివారు కనకదాసు కోసం వెనక్కి తిరిగి దర్శనం ఇచ్చారనే ప్రసిద్ధ కథ ఉంది (దీనినే 'కనకన కిండి' లేదా కనకదాసు కిటికీ అంటారు).ఇలాంటి మహనీయులు మా కులంలో జన్మించడం మా కులం యొక్క పూర్వజన్మ సుకృత అని కొనియాడారు. అలాగే ఇలాంటి కనకదాసుల వారి విగ్రహ ప్రతిష్ఠ గుడి నిర్మాణం కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ప్రాంతంలలోనైనా మొదలుపెట్టిన కురువ సోదరలందురు రాష్ట్రంలో తమవంతు సహాయం సహకారం చేయాలని,అలాగే రాష్ట్రంలో కురువలంతా ఐక్యంగా ఉండి కుల ఐక్యతకు అభివృద్ధి కి ఐక్యతతో కృషి చేయాలని కోరిన యువజన సంఘము రాష్ట్ర అధ్యకులు కురువ శివరాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ సంఘం సహాయ కార్యదర్శి బిఎన్ టాకీస్ వెంకటేష్,కురువ మల్లికార్జున్, బావిగడ్డ రంగయ్య,కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చెన్నూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పంచాయతీ రాజ్ ఉపాధ్యక్షుడు తుమ్మలూరు రవీంద్రారెడ్డి మీడియా సమావేశం.



సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ..? ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం 26 నెలలు గడిచినా ప్రధాన ఎన్నికల హామీలు అమలుకు నోచుకోలేదు 'ఇంటింటికి తెలుగుదేశం' కాదు.. 'ఇంటింటికి మోసాలు' అంటూ వైఎస్సార్‌సీపీ విమర్శలు..! ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తున్న ప్రజల ముందుకు వెళ్లాల్సిన దుస్థితి లో మంత్రులు, ఎమ్మెల్యేలు..! రాష్ట్రంలో సంక్షేమం గాడితప్పిందని,నవరత్నాల పథకాలను నిర్వీర్యం చేశారంటూ ప్రభుత్వంపై మండిపాటు..రాష్ట్రంలో అభివృద్ధి జాడ కనిపించడం లేదని ప్రతిపక్షాల ఆరోపణలు..! కొత్త ప్రాజెక్టులు లేవు.. ఉన్న పనులూ నిలిచిపోయాయి. యువతకు జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేశారని ప్రతిపక్షాల ఆరోపణలు..! మెగా డీఎస్సీ, ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం పూర్తిగా విఫలం శాంతిభద్రతలు క్షీణించాయని.. ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలు పెరిగాయని ఆరోపణలు..! ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిని అణచివేస్తున్నారని ప్రతి పక్షాల ఆవేదన. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్యుడిపై భారం పెరిగిందని ఆవేదన..! ధరల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపణలు..! ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోందని వైఎస్సార్‌సీపీ వ్యాఖ్యలు..! రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఇప్పుడు ఇంటింటికీ ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు..!ఇచ్చిన హామీలకు జవాబు చెప్పాలని కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తున్న తుమ్మలూరు రవీంద్రారెడ్డి.కూటమి ప్రభుత్వ వైఫల్యాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రవీంద్రారెడ్డి ధీమా..! ఈ కార్యక్రమంలో పాలగిరి ఉమామహేశ్వర్ రెడ్డి,ముండ్లపల్లె జనార్దన్ రెడ్డి, యర్రసాని రెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామికి విశేష అభిషేకాలు



తొలి ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

**ఎటపాక, జూలై 25 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం సీతాపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో నిర్మించిన ఈ దేవాలయంలో స్వామివారికి జలాలతో, తమలపాకులతో విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. తొలి ఏకాదశి వేడుకలు భక్తిమయ వాతావరణంలో ఘనంగా జరిగాయి.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వైద్య సేవలు కరవు.

**- గిరి విద్యార్థుల ఆరోగ్యానికి ఏదిభరోసా**
**- హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని తల్లిదండ్రుల డిమాండ్.**

**అనంతగిరి, అనంతగిరి మండలం. జూలై 25. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గిరిజన ప్రాంత పరిధిలోని 11. మండలాల్లో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో కనీస వైద్య సేవలు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలల్లో



హెల్త్ అసిస్టెంట్లు లేకపోవడంతో చిన్నపాటి అనారోగ్య సమస్యలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని, తక్షణమే పాడేరు ఐ.టి.డి.ఏ నుంచి ఖాళీలను భర్తీ చేయాలని గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

**పెరిగిపోతున్న విద్యార్థుల మరణాలు.**

గత కొంతకాలంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆశ్రమ పాఠశాలల్లో సరైన సమయంలో వైద్యం అందక పలువురు గిరిజన విద్యార్థులు మృత్యువాత పడటం తీవ్ర కలకలం రేపుతోంది. జ్వరం, వాంతులు, విరేచనాలు, మరియు వింత వ్యాధుల బారిన పడుతున్న విద్యార్థులను సకాలంలో ఆసుపత్రులకు తరలించకపోవడం, పాఠశాల ప్రాంగణంలోనే ప్రాథమిక చికిత్స అందించే నిపుణులు లేకపోవడమేవిద్యార్థుల మరణాలు పెరగడానికి ముఖ్య కారణమని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**ఆందోళనలో తల్లిదండ్రులు.**

నమ్ముకుని పంపిన తమ పిల్లలు పాఠశాలల్లోనే అనారోగ్యంతో కన్నుమూస్తుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలకు ఏ చిన్న సమస్య వచ్చినా చూసేవారు లేరని, కనీసం ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ లేదా పారాసిటమాల్ టాబ్లెట్ వేసేందుకు కూడా సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలంటేనే ఇప్పుడు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

**హెల్త్ అసిస్టెంట్ల నియామకం అత్యవసరం.**

గతంలో ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు హెల్త్ అసిస్టెంట్లు ఉండేవారు. కానీ, ప్రస్తుతం ఈ పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. రాత్రి వేళల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైతే వారిని కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (ప్రా.ఆ.జ) తరలించడం సిబ్బందికి సవాల్‌గా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అల్లూరి జిల్లా ఏజెన్సీలోని 11.మండలాల ఆశ్రమ పాఠశాలల్లో శాశ్వత ప్రాతిపదికన హెల్త్ అసిస్టెంట్లను ఐ.టీ.డీ.ఏ అధికారులు నియమించాలని, విద్యార్థుల ప్రాణాలకు భరోసా కల్పించాలని తల్లిదండ్రులు మరియు గిరిజన సంక్షేమ సంఘాలు గట్టిగా కోరుతున్నాయి.

# శిల్పా రవికి బహిరంగ సవాల్ విసిరిన మంత్రి ఫరూక్

### మార్కెట్ ధర చెల్లిస్తే రాజ్ థియేటర్, పాత మెడినోవా కాంప్లెక్స్ దుకాణాలు ఖాళీ చేయించి ఇస్తా..

### నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే రైతు నగర్ స్థలంలో ఉచితంగా దుకాణాలు కట్టి ఇవ్వాలి

**నంద్యాల జులై 25: ప్రజాజ్యోతి** రాజకీయాల్లో హుందాతనాన్ని విస్మరించి, వ్యక్తిగత లాభాల కోసం వైఎస్సార్సీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి (శిల్పా రవి) రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం నంద్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ శిల్పా రవి చేస్తున్న విమర్శలపై ఘాటుగా స్పందించడమే కాకుండా ఆయనకు వరుసగా బంపర్ ఆఫర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ శిల్పా రవి రాజకీయాలు హుందాగా చెయ్యి అని హితవు పలికారు. రాజకీయాల్లో ఉండి ఎవరైనా రాజ్ థియేటర్ ఇవ్వాలని అడుగుతారా అని ప్రశ్నించారు. ఒకవేళ అంతగా కావాలంటే రాజ్ థియేటర్ లోని అన్ని దుకాణాలను ఖాళీ చేయించి ఇస్తానని, శిల్పా రవి వాటిని తీసుకుంటావా అంటూ బహిరంగ సవాల్ విసిరారు. రాజకీయ విమర్శలు చేసే ముందు ప్రజలు, కార్యకర్తలు ఏమనుకుంటారో అనే కనీస జ్ఞానం లేదా అని మంత్రి ప్రశ్నించారు. "నా ఇంటిపైన కూడా ఖాళీ స్థలం ఉంది. ప్రస్తుతం నంద్యాలలో నాకు ఇద్దరు కొడుకులు ఉన్నారు, నువ్వు కూడా వస్తే నిన్ను నా మూడో కొడుకులా భావించి ఆదరిస్తాను" అని అన్నారు .



గతంలో 2014 ఎన్నికల్లో శిల్పా రవి తండ్రి ఓడిపోవడానికి ఇలాంటి మాటలే కారణమని, ఆ సంగతి అందరికీ తెలుసని, ఆ తప్పును మరోసారి రిపీట్ చేయవద్దని హెచ్చరించారు. శిల్పా సహకార్ పోవడంతోనే ఉనికి కోసం ఇలాంటి విమర్శలు చేస్తున్నారని సరికాదన్నారు. మార్కెట్ యార్డ్ దుకాణాల వేలం మరియు అద్దెలపై మాట్లాడుతూ మార్కెట్ లో పేద కూరగాయల, పండ్ల వ్యాపారులు వేలకు వేలు బాడుగలు చెల్లిస్తుంటే, వ్యవసాయ మార్కెట్ లో ఒక్కొక్క గదికి కేవలం 2500 రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా ధర పెంచకుండా, తక్కువ ధరకే ఆ గదులను కొట్టేయాలని చూసిన శిల్పా రవి పప్పులు ఉడకకపోవడంతోనే ఇప్పుడు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. మార్కెట్ యార్డ్ దుకాణాల ద్వారా వచ్చే అదనపు సొమ్ము ప్రభుత్వ ఖజానాకు చేరుతుందే తప్ప, తన ఇంటికి రాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.


**శిల్పా రవికి మంత్రి ఫరూక్ బంపర్ ఆఫర్లు**

శిల్పా రవి సిద్ధంగా ఉంటే రాజ్ థియేటర్ ఇవ్వడానికి తాను ఎప్పుడైనా సిద్ధమని, ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరలు చెల్లిస్తే అక్కడ ఉన్న దుకాణాలన్నీ ఖాళీ చేయించి ఇస్తానని మంత్రి ఫరూక్ తెలిపారు . అలాగే పాత మెడినోవా కాంప్లెక్స్ లో సైతం దుకాణాలు కావాలంటే, ప్రస్తుతం అక్కడ ఉన్న వారందరినీ ఖాళీ చేయించి ఇస్తానని, వారు ఇచ్చే బాడుగ శిల్పా రవి చెల్లిస్తే సరిపోతుందని మరో బంపర్ ఆఫర్ ఇచ్చారు. తక్కువ ధరకు ప్రభుత్వ ఆస్తులను తీసుకొని ఏదో సేవ చేస్తున్నట్లు నటించడం కాదని, ప్రజలపై నిజంగా ప్రేమ ఉంటే రైతు నగర్ లో ఉన్న మీ సొంత స్థలంలో దుకాణాలు కట్టించి పేదలకు ఉచితంగా ఇచ్చి సేవ చేయాలని శిల్పా రవికి హితవు పలికారు. రాజకీయా ల్లో అవగాహన లేకుండా ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడితే నష్టం నాకు కాదు, నీకే చెడ్డ పేరు వస్తుందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు

# 2028 ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించడమే లక్ష్యంగా కుంజా రజిత పరుగులు

### ఎస్టీ కమిషన్ చైర్మన్ సహకారంతో సీఎం చంద్రబాబు రజితకు రూ.3లక్షలు ఆర్థిక సహాయం......

### ఇంటి స్థలం కేటాయించి పీఎం హౌసింగ్ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు.....










**కూనవరం,జులై25, ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జిరెడ్డి రంపచోడవరంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు గౌరవ మంత్రి నారా లోకేష్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా, కూనవరం మండలానికి చెందిన కోయ గిరిజన కులానికి చెందిన యువ క్రీడాకారిణి కుంజా రజితను ముఖ్యమంత్రి కి రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జిరెడ్డి స్వయంగా పరిచయం చేశారు. హైదరాబాద్‌లో శిక్షణ పొందుతున్న రజితను ప్రత్యేకంగా తీసుకువచ్చి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం కల్పించారు. కుంజా రజిత జాతీయ స్థాయిలో అనేక బంగారు పతకాలు సాధించిన ప్రతిభావంతమైన స్ప్రింటర్ ఆసియన్ చాంపియన్‌షిప్‌లో 400 మీటర్ల రిలే విభాగంలో స్వర్ణ పతకం సాధించి దేశానికి, రాష్ట్రానికి కీర్తి తీసుకువచ్చారు. ఆమె ప్రతిభను గుర్తించి గౌరవ ముఖ్యమంత్రి మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గతంలో తమ అధికారిక ట్విట్టర్ వేదికగా అభినందించారు. ప్రస్తుతం కుంజా రజిత 2028 ఒలింపిక్స్ లక్ష్యంగా శిక్షణ పొందుతున్న నేపథ్యంలో ఆమెకు ఆర్థిక ప్రోత్సాహం మరియు సొంత ఇంటి సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జిరెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రజిత భవిష్యత్తులో దేశానికి, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ వెంటనే జిల్లా కలెక్టర్‌కు రూ.3 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయాలని ఆదేశించారు. అలాగే కుంజా రజితకు సొంత ఇంటి స్థలం కేటాయించి, హౌసింగ్ పథకం ద్వారా ఇంటిని మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, ఆమె శిక్షణకు అవసరమైన ప్రతి నెల న్యూట్రిషన్ మరియు డైట్ ఖర్చులను కూడా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ సొల్లా బొజ్జిరెడ్డి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, గిరిజన యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలకు బ్రాండ్ అంబాసిడర్‌గా డా. కమలాధర్





**మరో అరుదైన శస్త్రచికిత్సలో విజయం**

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో ప్రభుత్వ వైద్య సేవల నాణ్యతను మరోసారి చాటిచెప్పేలా అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. కడప జిల్లా ఆర్.ఎస్. కొండాపురం మండలం, మురుగన్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీమతి సుదీప గత కొన్ని నెలలుగా 9 ఐ 6 సెంటీమీటర్ల పరిమాణంలో ఉన్న ఒవేరియన్ గడ్డ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో, ప్రభుత్వ వైద్యుడైన డా. ఆర్. కమలాధర్ సేవలపై నమ్మకంతో పామిడి సీహెచ్‌సీని ఆశ్రయించారు. డా. ఆర్. కమలాధర్ జనరల్ సర్జన్ తన అనుభవం, నైపుణ్యంతో వైద్య బృందానికి నాయకత్వం వహించి, డా. వై.ఎస్. రాఘవేంద్ర రెడ్డి డా. జి. మహేష్ కుమార్ జె. శివకుమారి , జె. నాగరత్నమ్మ ల సహకారంతో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి ప్రస్తుతం కోలుకుంటున్నారు. విజయవంతమైన చికిత్సపై రోగి భర్త, కుటుంబ సభ్యులు, బంధువులు వైద్య బృందానికి ప్రత్యేకంగా డా. ఆర్. కమలాధర్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా. కమలాధర్ మాట్లాడుతూ, "నాణ్యమైన వైద్య సేవలు పొందాలంటే ప్రైవేట్ ఆసుపత్రులే మార్గం అనే అభిప్రాయం మారాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉన్నారు. జిల్లా సరిహద్దులు దాటి కూడా ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం ఉంచి రావడం మా బాధ్యతను మరింత పెంచుతోంది. ప్రతి రోగికి ఉత్తమ వైద్యం అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర వైద్య సిబ్బంది సమిష్టి కృషితో క్లిష్టమైన శస్త్రచికిత్సలు కూడా విజయవంతంగా నిర్వహిస్తూ గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కడప జిల్లా నుంచి వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా చికిత్స పొందడం పామిడి సీహెచ్‌సీ వైద్య సేవలపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతూ, ముఖ్యంగా డా. ఆర్. కమలాధర్ సేవలను ప్రశంసించారు.

# సాగునీటికి ఇబ్బంది లేకుండా అందించేటందుకు చర్యలు తీసుకుంటున్నాం

## వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ పెన్మత్స రామభద్ర రాజు.

**పాలకొల్లు /పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 25.** ఖరీఫ్ పంటకు ఇబ్బంది లేకుండా ప్రతీ చివరి ఎకరానికి సాగునీరు అందించటానికి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు అందిస్తున్న సహకారంతో కృషి చేస్తున్నామని పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ పెన్మత్స రామభద్ర రాజు తెలిపారు. పోడూరు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న పెన్మత్స రామభద్ర రాజు మాట్లాడుతూ వర్షా బావ పరిస్థితుల వలన సాగునీటికి రైతులకు ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. వాటిని అధిగమించేందుకు రైతులకు నారుమళ్ళకు ఊడ్పు చేలకు అవసరమైన సాగునీటికి ఇబ్బంది లేకుండా చూచేటందుకు మంత్రి నిమ్మల రామానాయుడు నిరంతరం సాగునీటి సంఘాల ప్రతినిధులను నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయపరచి ఎప్పటికప్పుడు సాగు నీటి పారుదల పరిస్థితులను తెలుసుకుంటున్నారన్నారు. అధికారులకు తగు ఆదేశాలను ఇస్తున్నారన్నారు. ఖరీఫ్ నారుమళ్ల ప్రారంభం నుండిఎండల ప్రభావం వర్షాలు కురవకపోవడం వంటి సమస్యలతో సాగునీటి ఇబ్బందులు తలెత్తాయన్నారు. రైతు బిడ్డగా రైతు పక్షపాతిగా రైతుల కష్టాలు తెలిపిన రామానాయుడు క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారన్నారు. పోడూరు మండలంలోని గ్రామాలలో తాగునీటి సరఫరాకు




ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు ఆర్ డబ్ల్యూ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు గ్రామాలలో పారిశుధ్యం సమస్యలు లేకుండా పంచాయతీ సంబంధిత అధికారులు చూసుకోవాలన్నారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి మాట్లాడుతూ తమ పదవీకాలం ముగుస్తున్నదని మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం మందిరం పక్కన నిర్మించిన రేకుల హాల్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. గుమ్మలూరు ఎంపీటీసీ అంబటి సుధాకర్ మాట్లాడుతూ ఎంపీటీసీలకు పదవీకాలం ముగియ వచ్చిందని వారికి రావలసిన గౌరవ వేతనాలు ఇప్పటికైనా చెల్లించాలని కోరారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు శాఖా పరంగా జరుగుతున్న పనులను సమావేశంలో వివరించారు. వాటిపై ఎంపిటిసిలు మానేపల్లి శ్రీధర్ యర్రంశెట్టి వెంకట నరసింహారావు దూసనపూడి దొరబాబు సొసైటీ చైర్మన్లు మేడిశెట్టి బుజ్జి దొమ్మేటి పురుషోత్తం అడిగిన సందేహాలకు వారు సమాధానం ఇచ్చారు. వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ ఎంపీడీవో బిఎస్ఎన్ఎల్ మంగాకుమారి రెవెన్యూ సూపర్ టిండెంట్ సత్యనారాయణ మూర్తి ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కుండలేశ్వర క్షేత్రంలో సాధువుల అన్నదాన సేవ

**భిక్షాటనతో వచ్చిన ఆదాయంతో అన్నదానం**

**.భక్తుల ప్రశంసలు అందుకుంటున్న ఇద్దరు సాధువులు.**

**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రమైన కుండలేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, భక్తుల శివనామ స్మరణలతో క్షేత్రం మార్మోగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాకారం వెలుపల గత రెండేళ్లుగా నివసిస్తున్న ఇద్దరు సాధు బిక్షువులు శ్రీను, జోగయ్యలు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. భిక్షాటన ద్వారా వచ్చిన ఆదాయాన్ని దాచిపెట్టి ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి రోజున భక్తులకు అన్న సమారాధన నిర్వహించడం వారి ప్రత్యేకతగా నిలుస్తోంది. స్వార్థం లేకుండా, ఎలాంటి ప్రచారం కోరకుండా సేవాభావంతో వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గతంలో వేసవి కాలంలో ఆలయానికి వచ్చే భక్తులకు దాహార్తిని తీర్చేందుకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన ఈ సాధువులు, గత ఏడాది కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఏడాది తొలి ఏకాదశి సందర్భంగా మరోసారి పెద్ద ఎత్తున అన్న సమారాధన చేపట్టి, ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద భోజనాన్ని అందించారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా వచ్చిన ప్రతి ఒక్కరికి ఆత్మీయంగా భోజనం వడ్డించి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వక్తలు మాట్లాడుతూ, "అన్నం పరబ్రహ్మ స్వరూపం. అన్నదానం అన్ని దానాల్లో గొప్పది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అంటే




భగవంతునికి సేవ చేసినట్లే. భక్తులందరూ అన్న సమారాధనలో పాల్గొని దైవానుగ్రహం పొందాలి" అని పిలుపునిచ్చారు. ఇటీవల బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాల అనంతరం కుండలేశ్వర క్షేత్రానికి భక్తుల రాక గణనీయంగా పెరిగిందని స్థానికులు తెలిపారు. ఆ కాలం నుంచే ఈ ఇద్దరు సాధువులు క్షేత్రంలోనే ఉంటూ భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. కుడలేశ్వర క్షేత్రంతో పాటు ద్రాక్షారామం, శ్రీశైలం, కోటిపల్లి వంటి ప్రసిద్ధ



పుణ్యక్షేత్రాల్లో కూడా ప్రతి సంవత్సరం ఒక రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ సేవను విస్తరిస్తున్నారని వెల్లడించారు. సాధువుల జీవన విధానం కూడా భక్తులను ఆకట్టుకుంటోంది. భిక్షాటన ద్వారానే జీవనం సాగిస్తూ, అదే ఆదాయంతో సమాజానికి తిరిగి సేవ చేయడం అరుదైన విషయం అని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు. తమ అవసరాల కంటే ఇతరుల ఆకలిని తీర్చడానికే ప్రాధాన్యం ఇస్తూ వారు చేస్తున్న సేవ నిజమైన త్యాగానికి నిదర్శనమని కొనియాడారు. వ్యాసమహర్షి వంటి మహనీయులు కూడా భిక్షాటన ద్వారానే జీవనం సాగించారని, భిక్షతో వచ్చిన ఆహారాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావించి స్వీకరించేవారని వక్తలు గుర్తు చేశారు. అదే ఆదర్శాన్ని అనుసరిస్తూ ఈ సాధువులు భిక్షాటన ద్వారా వచ్చిన ధనంతో అన్నదానం చేయడం సమాజానికి గొప్ప సందేశమని పేర్కొన్నారు. అన్నదానంలో పాల్గొన్న భక్తులు సాధువుల సేవా భావాన్ని హర్షిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేటి కాలంలో స్వార్థరహిత సేవలు అరుదుగా కనిపిస్తున్నాయని, భిక్షాటన ద్వారా వచ్చిన ఆదాయాన్ని సమాజ సేవకు వినియోగించడం నిజంగా అభినందనీయమని కొనియాడారు.

# అసలేం జరిగింది?..ఆశ్రమ పాఠశాలలో 40 మంది విద్యార్థులు అస్వస్థత!..

**వి.ఆర్.పురం,జూలై25(ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రాపురం, మండలంలోని, సోములగూడెం, ఆశ్రమ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనంఅనంతరం విద్యార్థుల్లో కొందరు అస్వస్థతకు గురయ్యారు.పాఠశాలలో మొత్తం 207 మంది విద్యార్థులు భోజనం చేయగా,వారిలో సుమారు 40 మంది విద్యార్థులకు కడుపునొప్పి, విరోచనాల లక్షణాలు కనిపించాయి.దీంతో హాస్టల్ సిబ్బంది అప్రమత్తమై విద్యార్థులను వెంటనే రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.అక్కడ నుండి కోతులగుట్ట ఆసుపత్రి కి తరలించారు.అనంతరం ముందుజాగ్రత్త చర్యగా మరింత మెరుగైన వైద్యసేవల కోసం పి. ఓ. శుభం నొక్వాల్ ఆదేశాలు మేరకు చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.సంఘటనపై సమాచారం అందుకున్న ఐ.టీ.డీ.ఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ పరిస్థితిని సమీక్షించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా



అవసరమైన వైద్య సేవలు నిరంతరం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. రేఖపల్లి వైద్యాధికారి డాక్టర్ నీలోఫర్ ఆధ్వర్యంలో వైద్య బృందం విద్యార్థులకు చికిత్స అందించారు. సంఘటన విషయం తెలుసుకున్న సంబంధిత ఉన్నతాధికారులు కూడా సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టారు.ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం.



భోజనం అనంతరం అస్వస్థతకు గల కారణాలపైఅధికారులు విచారణ చేపట్టారు.అంతా బాగానే ఉంది.సకాలంలో స్పందించి వైద్యసేవలు అద్భుతంగా అందించారు.పర్వాలేదు ఇబ్బందులు లేవని సమాచారం.

## జీనబాడు గిరిజన బాలికలహాస్టల్లో వంట పాత్రలు కరువు.

**మూలాన పడిన వంట గ్యాస్ కనెక్షన్లు**

**ప్రతిరోజు కట్టెల పొయ్యిలోనే వంటకాలు.**

**అనంతగిరి మండలం. జూలై 25. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. జీనబాడు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సుమారు 240.మంది విద్యార్థినిలు విద్యా అభ్యసిస్తుండగా విద్యార్థుల కొరకు వంట చేసే వంట పాత్రలు సరైనవిలేక పోవడం హాస్యపదంగా ఉంది.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గిరిజన వసతి గృహాలకుపొగలేనిపొయ్యి. గెస్ కనెక్షన్లు అందుబాటులో ఉంచగావాటిని వినియోగించకుండా మూలాన పడేసి ప్రతిరోజు కట్టెల పొయ్యి మీద వంట వండడం వలన కట్టెలు కాలక పూర్తిగా పొగ చిమ్ముకొని ఉడికి ఉడకని ఆహారంహాస్టల్ పిల్లలకు పెడుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన (మెను ) భోజనపు ఆహార పట్టికను చూస్తే అద్దం పట్టేలా ఉన్నప్పుడు వంట పాత్రలు ఎలా ఉండాలో సంబంధిత అధికారులకు తెలియదా ధ్వంశమైన పాత్రలోనే అన్నం ఓర్చుడం కట్టెల పొయ్యిలోనే అన్నం కూర వండడం ఇది ఎంతవరకు సాధ్యమని ఆలోచించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అనంతగిరి సహాయ గిరిజన సంక్షేమ అధికారి నిర్లక్ష్యమా లేక గిరిజన సంక్షేమ పాఠశాల నిర్వాహకుల లోపమా ఇలాగైతే ప్రభుత్వం పొగలేని పొయ్యి గ్యాస్ కనెక్షన్లు ఎందుకు ఇచ్చిందని పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత



అధికారులు స్పందించి ప్రతి ఆశ్రమం పాఠశాలలో పర్యటించి అక్కడ సమస్యలను గుర్తించి తక్షణమే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ఆరోపిస్తున్నారు.

## రోడ్డుప్రమాదానికి గురైనభాస్కర్ రెడ్డిని పరామర్శించిన కాటసాని రామిరెడ్డి



**కోవెలకుంట్ల:జులై=25 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల మండలం అమడాల గ్రామ వైఎస్సార్సీపీ నాయకుడు భాస్కర్ రెడ్డి రోడ్డు ప్రమాదానికి గురి అయి చికిత్స పొంది డిశ్చార్జ్ కావడంతో వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి స్వయంగా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొన్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈకారిక్రమంలో సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి,అంబటి రవి రెడ్డి,నాగ సుబ్బారెడ్డి,చిన్న వెంకట సుబ్బారెడ్డి,నాగిరెడ్డి,నరసింహ రెడ్డి,తదితరులుపాల్గొన్నారు

## కరటం ప్రియ దర్శిని కుటుంబ సభ్యులకు సీఎం ఆర్ ఎఫ్ ఎల్వోసి లెటర్ అందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**వేలేరుపాడు : జూలై 25 వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** తెల్లపల్లి గ్రామానికి చెందిన కరటం,వనతయ్య తన కూతురు అయిన ప్రియదర్శిని కి తీవ్ర జ్వరం రావడంతో జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు వైద్యం కోసం వెళ్లగా పరిస్తితి విషమంగా ఉందని మీరు పెద్ద హాస్పిటల్ కి వెళ్ళాలి అని డాక్టర్ చెప్పగా విజయవాడ లోని అనురాగ్ ఇన్స్టిట్యూట్ మెడికల్ సైన్స్ లో జాయిన్ చేశారు. గత మూడు రోజులుగా డెంగ్యూ జ్వరం తో పోరాడుతూ, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధ పడుతున్న ప్రియదర్శిని, ఐసీయూ లో ఉండాలని రోజుకి సుమారు నలభై వేల రుపాయిలు ఖర్చు అవుతుందని ,మొత్తంగా సుమారు ఏడు లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్ లు చెప్పగా వనతయ్య జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ ని ఆశ్రయించగా,సంజయ్ ఎమ్మెల్యే బాలరాజు తో మాట్లాడి ఎల్ ఓ సి లెటర్ను మంజూరు చేయించారు, శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే చేతుల మీదుగా వనతయ్య చెక్కు అందుకున్నారు. పాప ఆరోగ్యం కుదుట పడ్డాక పాపను తీసుకొని రావాలని,భయ పడాల్సిన అవసరం లేదని మేమశీతా ఉన్నామని,కూటమి ప్రభుత్వం ఉన్నంత వరకు పేదవాడు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పి పంపించారు, వనతయ్య మాట్లాడుతూ బాలరాజు దేవుడిలా ఆదుకున్నారు అని కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి, మండల ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ కి ఎంతో ఋణపడి ఉంటామన్నారు.

## జె అన్నవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**--ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన ఎమ్మెల్యే సత్యప్రభ,కూటమి నాయకులు**

**-పీహెచ్‌సీ ఆసుపత్రికి ఫర్నిచర్, సాంకేతిక పరికరాలు అందజేత**



**కాకినాడ జిల్లా జూలై 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం జె అన్నవరం గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి



మేడిశెట్టి బాబి,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,స్థానిక కూటమి పార్టీ నాయకుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు అందించిన మొక్కలను ఎమ్మెల్యే పంపిణీ చేసి,మండల నాయకులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం రూ. 1.60 లక్షల మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన హ్యాండ్‌పంపును ప్రారంభించారు.జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఫర్నిచర్,ఫ్రిజ్, టేబుల్స్ బీరువాలు,ఇతర సాంకేతిక పరికరాలను ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.అనంతరం గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు,తాగునీటి సౌకర్యాలు, వైద్య సేవలు,పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో రామరాజు వర్మ,మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,లింగంపల్లి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్,నాయకులు అలక రాజు, బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,బస్సా మహాలక్ష్మి ప్రసాద్,పసల సూరిబాబు,మైరాల కనకారావు, జగటాపు సూరిబాబు,పెంటకోట శ్రీధర్,సూతి బాబులు,నూకతాటి ఈశ్వరుడు,వణుం మంగ,ఉపాధి హామీ ఏపీవో,సిబ్బంది, ఉద్యాన శాఖ అధికారులు,వైద్య సిబ్బంది, కార్యకర్తలు,రైతులు, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

### మంత్రి నారా లోకేష్‌కు కొంకుల రాంబాబు వినతి

### గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో వెనుకబడిన టీడీపీ వార్డులు

### పట్టణ సుందరీకరణ, స్టేడియం, పార్కు ఏర్పాటుకు విజ్ఞప్తి

### సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 24 (ప్రజాజ్యోతి)** బద్వేల్ మున్సిపాలిటీని అన్ని విధాలా ఆదుకోవాలని, పట్టణ ప్రగతికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను బద్వేల్ టీడీపీ సీనియర్ నాయకులు కొంకుల రాంబాబు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొంకుల రాంబాబు మాట్లాడుతూ.. లక్షకు పైగా జనాభా, 35 వార్డులు కలిగిన బద్వేల్ మున్సిపాలిటీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర పక్షపాతం జరిగిందని మంత్రికి వివరించారు. ప్రభుత్వ నిధులను కేవలం వారి పార్టీకి చెందిన వార్డులకు, జనసంచారం లేని ప్రాంతాలకే మళ్లించి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మించారని ఆరోపించారు. పట్టణంలో తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్న వార్డులను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ఎటువంటి అభివృద్ధి చేయలేదని లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఎక్కువగా నివసించే వార్డులలో సిమెంట్ రోడ్లు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బద్వేల్ ప్రజల చిరకాల కోరికలైన పట్టణ సుందరీకరణ, క్రీడాకారుల కోసం అధునాతన స్టేడియం, ప్రజల ఆహ్లాదం కోసం ఒక పార్కును ఏర్పాటు చేయాలని, అందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

**మంత్రి నారా లోకేష్ సానుకూల స్పందన:**

కొంకుల రాంబాబు విజ్ఞప్తిపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. గత ప్రభుత్వంలో జరిగిన వివక్షను సరిదిద్ది, బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం తరపున త్వరలోనే ప్రత్యేక నిధులు కేటాయించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు రాంబాబు పేర్కొన్నారు.

## మద్యం మత్తులో కారు బీభత్సం.. సకాలంలో స్పందించిన సీకే దిన్నె పోలీసులు.. భారీ ప్రమాదం తప్పింది



**చింతకొమ్మదిన్నె, ప్రజాజ్యోతి జూలై 25:** మద్యం మత్తులో కారు నడుపుతూ రహదారిపై బీభత్సం సృష్టించిన ఓ వైద్యుడిని చింతకొమ్మదిన్నె పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన శనివారం రిమ్స్--ఊటుకూరు రింగ్ రోడ్డులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, కడప రిమ్స్ ఆసుపత్రిలో వైద్యునిగా పనిచేస్తున్న పొన్న ప్రవీణ్ 40 8520 నంబరు గల కారును మద్యం మత్తులో అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ మార్గమధ్యంలో ఆటో, కారు సహా పలు వాహనాలను ఢీకొంటూ ముందుకు వెళ్లాడు. దీంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు చింతకొమ్మదిన్నె పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అప్రమత్తమై రోడ్డుకు లారీని అడ్డంగా నిలిపి కారును నిలువరించారు. అనంతరం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. దీంతో పొన్న ప్రవీణ్‌పై డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చింతకొమ్మదిన్నె పోలీసులు తెలిపారు. కారు అదే వేగంతో ముందుకు వెళ్లి సర్కిల్ ప్రాంతానికి చేరుకుని ఉంటే పెద్ద ఎత్తున ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉండేదని, పోలీసులు సకాలంలో స్పందించడంతో భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బీఆర్‌కే న్యూస్ రిపోర్టర్ నిమ్మల హరిబాబుని పలకరించిన మాజీ ఎమ్మెల్యే పర్వత



**కాకినాడ జిల్లా జూలై 25 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఇటీవల మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న బీఆర్‌కే న్యూస్ రిపోర్టర్ నిమ్మల హరిబాబు సతీమణిని మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నిమ్మల హరిబాబును పలకరించి ధైర్యం చెప్పారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు

# రామవరం104 పోలవరం నిర్వాసిత కుటుంబాలకు సత్వరమేన్యాయం చేస్తాం!..

### సి.పి.ఎం,పార్టీ నాయకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ

**వి.ఆర్. పురం,జూలై,25(ప్రజాజ్యోతి ప్రతినిధి)**రాష్ట్ర ముఖ్యమంత్రి రంపచోడవరం పర్యటనకు వచ్చిన సందర్భంగా సి.పి.ఎం, పార్టీ నాయకులు పులి బొజ్జి, కారం సుందరయ్య, ముఖ్యమంత్రిని నేరుగా కలసి పోలవరం ప్రాజెక్టు ముంపు పరిధిలోని వి.ఆర్.పురం మండలం,రామవరం గ్రామానికి చెందిన 104 గిరిజన మరియు గిరిజనేతర కుటుంబాల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ,రామవరం గ్రామానికి చెందిన 104 అర్హులైన కుటుంబాలను సాంకేతిక/సాటిలైట్ సర్వే లోపాల నెపంతో ఏకపక్షంగా ఆర్‌డఆర్ ముంపు జాబితా నుండి తొలగించడం తీవ్రఅన్యాయమని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఒకే కాంటూర్ పరిధిలో ఉన్న గ్రామంలో సగం కుటుంబాలకు ప్యాకేజీ ఇచ్చి,మిగిలిన 104 కుటుంబాలను రోడ్డున పడేయడం సమంజసం కాదని, గోదావరి వరదలువచ్చిన ప్రతిసారి ఈఇళ్లన్నీ నీటమునుగుతాయని వివరించారు.

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సానుకూల స్పందన:**

వినతిపత్రాన్ని స్వీకరించిన గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ అంశంపై అత్యంత సానుకూలంగా స్పందించారు. రామవరం గ్రామంలోని 104 కుటుంబాలకు జరిగిన అన్యాయాన్ని పరిశీలించి, అధికారులతో క్షేత్రస్థాయిలో రీ-సర్వే నిర్వహించి ఖచ్చితంగా 104 కుటుంబాలకు న్యాయం చేస్తామని,ఆర్ డఆర్ ప్యాకేజీ మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.

**వినతిపత్రంలోని ప్రధాన డిమాండ్లు!..5**

ఉమ్మడి రీ-సర్వే రెవెన్యూ, పోలవరం ఇరిగేషన్ ఇంజనీరింగ్ మరియు ఐ. టి.డి.ఏ, అధికారులతో కూడిన ఉమ్మడి టాస్క్ ఫోర్స్ ద్వారా రామవరం గ్రామంలో భౌతిక కాంటూర్ కొలతలు నిర్వహించాలి.

**అధికారిక గెజెట్లో పునరుద్ధరణ!..**

సాంకేతిక లోపాలను సవరించి, తొలగించిన 104 కుటుంబాల పేర్లను ముంపు బాధితుల అధికారిక గెజెట్ జాబితాలో తక్షణమే చేర్చాలి.

**సమాన ప్యాకేజీ పరిహారం!..**

లార్ యాక్టు 2013, 5వ షెడ్యూల్, ఫిసా, మరియు రోఫోర్,చట్టాల ప్రకారం మిగిలిన నిర్వాసితులతో సమానంగా ఈ 104 కుటుంబాలకు కూడా ఆర్ డఆర్ ప్యాకేజీ,గృహ వసతి మరియు భూపరిహారం అందించాలి. ?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హామీ మేరకు ప్రభుత్వం తక్షణమే జీవో జారీ చేసి, రామవరం 104 కుటుంబాలకు ఆర్‌డఆర్ ప్యాకేజీ మంజూరు చేసి న్యాయం చేస్తుందని సి.పి.ఎం,పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న లాలీబేబికి మురళీకృష్ణంరాజు రూ. 5 వేలు ఆర్థిక సాయం

ఒమ్మంగిలో లాలీబేబిని పరామర్శించిన ముదునూరి



**కాకినాడ జిల్లా జూలై 25 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన లాలీబేబి ఇటీవల గుండె సంబంధిత సమస్యతో కాకినాడ సూర్య గ్లోబల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు ఆమెను పరామర్శించారు. ఆసుపత్రిలో లాలీబేబిని పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మురళీకృష్ణంరాజు ఆమె కుటుంబానికి ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి,కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గంటా గంగబాబు,పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన్యంలో ఘోరం!..






### ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారంతిని 30 మందికి పైగా విద్యార్థినులకు తీవ్ర అస్వస్థత!..

**వి.ఆర్.పురం,జులై25(ప్రజాజ్యోతి ప్రతినిధి)**గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థుల ప్రాణాలతో నిర్లక్ష్యం! పోలవరం జిల్లా వి.ఆర్.పురం మండలం "సోములగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల"లో ఫుడ్ పాయిజన్ జరిగింది. పాడైపోయిన (కుళ్ళిపోయిన) పప్పు పెట్టడంతో ఆహారంతిన్న వెంటనే 30 మందికి పైగా విద్యార్థినులు తీవ్రమైన వాంతులు, విరోచనాలతో విలవిలలాడిపోయారు.

**ప్రస్తుత పరిస్థితి:**

అస్వస్థతకు గురైన కొంతమంది విద్యార్థినులను చింతూరు ఏరియా హాస్పిటల్‌కు, మరికొంతమందిని కోతులగుట్ట హాస్పిటల్‌కు అత్యవసరంగా తరలించారు. ఆసుపత్రుల్లో విద్యార్థినులకు వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు!..పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులపై,బాధ్యులైన పాఠశాల సిబ్బందిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు,తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## టిడ్కో హౌసెస్‌లో తొలిసారిగా మరిడమ్మ తల్లి జాతర..

--ఏర్పాట్లపై కమిటీకి పెద్దాపురం సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ సూచనలు



**కాకినాడ జిల్లా జూలై 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పెద్దాపురం టిడ్కో హౌసెస్‌లో మొట్టమొదటిసారిగా శ్రీ మరిడమ్మ తల్లి జాతర నిర్వహించనున్న నేపథ్యంలో పెద్దాపురం సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కమిటీ సభ్యులకు పలు సూచనలు,జాగ్రత్తలు సూచించారు. రెండో ఆషాఢ మాస ఆదివారం సందర్భంగా నిర్వహించనున్న జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని,ట్రాఫిక్ నియంత్రణ,భద్రతా చర్యలు,క్రమశిక్షణ పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## క్రీడాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రాన్ని క్రీడారంగంలో ఇతర రాష్ట్రాల కంటే ముందున్నాలన్నదే చంద్రబాబు నాయుడు ధ్యేయం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషితో రాయచోటి నందు ఇండోర్ స్టేడియంశ్రీ

### గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు




**రాయచోటి జూలై 25 ప్రజా జ్యోతి** క్రీడలు వ్యాయామం వల్ల విద్యార్థులు విద్యార్థినులు ఆరోగ్యంగా చురుకుగా ఉంటారని గాజుల ఖాదర్ బాషాపేర్కొన్నారు. మంత్రివర్యులు మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అమరావతి ఛాంపియన్షిప్ 2026 కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గాజులఖాదర్ భాష మాట్లాడుతూ. శ్రీరాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్షిప్ ద్వారా సుమారు రెండు లక్షల పైచిలుకు క్రీడాకారులు పాల్గొనేలా శాప్ సమగ్ర కార్యాచరణ రూపొందించిందని గాజుల ఖాదర్బాషా తెలిపారు. మన రాష్ట్రంలో విద్యార్థులు విద్యార్థినులు చక్కటి ప్రతిభ కనబరచి క్రీడారంగంలో పేరు ప్రఖ్యాతలు తెచ్చి మా రాష్ట్రానికి వన్నె తేవాలని చెప్పారు. ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబునాయుడు గారు ప్రతి కాన్ఫరెన్స్ మీటింగ్ లో ఆరోగ్యం గురించి జాగ్రత్త పడాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు కుటుంబ సభ్యులకు తెలుపుతున్నారని చెప్పారు ఆరోగ్యం బాగుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని చెప్పారు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు రాయచోటిలో క్రీడా రంగాన్ని అభివృద్ధి చేయాలని ఎంతగానో కృషి చేసి ఇండోర్ స్టేడియం మంజూరు చేశారని త్వరలో పనులు కూడా ప్రారంభిస్తారని తెలిపారు మంత్రిగా ఆయన రావడం రాయచోటి వాసులు చేసుకున్న అదృష్టమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ చాంద్ బాష గారు పిఇ టి అధ్యాపకులు అంజి మరియు నరసింహ రాజు రెడ్డయ్య ఎం ఈ ఓ బాలాజీ నాయక్ మరియు అధ్యాపకులు క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




## జెట్ స్పీడ్.. నెల రోజుల్లోపే 'ది ప్యారడైస్' విలన్ సినిమా కంప్లీట్..!

కిల్ సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించాడు రాఘవ్ జుయల్. ఈ టాలెంటెడ్ యాక్టర్ న్యాచురల్ స్టార్ నాని నటిస్తోన్న ది ప్యారడైస్‌లో విలన్‌గా కనిపించబోతున్నాడని తెలిసిందే. అయితే ఈ మూవీ కంటే ముందు రాఘవ్ జుయల్ హిందీ ప్రాజెక్ట్ 'భాయ్ తేరా స్టార్ హై' సినిమాలో హీరోగా కనిపించబోతున్నాడు. ఈ మూవీలో పాపులర్ డిజిటల్ కంటెంట్ క్రియేటర్ నిహారిక ఎన్ఎం ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా బాలీవుడ్ హంగామాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ వివేక్ అగర్వాల్ ఆసక్తికర విషయం ఒకటి షేర్ చేసుకున్నారు. రాఘవ్ జుయల్ హీరోగా నటించిన భాయ్ తేరా స్టార్ హై సినిమాను కేవలం నెలలోపై షూట్ చేశారట. సినిమా మొదలవ్వగానే విస్తృతమైన వర్క్‌షాప్‌లను నిర్వహించామని.. ప్రతీ ఒక్క యాక్టర్ తమ లైన్స్‌ను ముందస్తుగానే నేర్చుకుని ప్రిపేర్ అవడం వల్లే సినిమా షూటింగ్‌ను త్వరగా పూర్తి చేసే అవకాశం దొరికిందని అన్నాడు. తాను ఓ పెద్ద సూపర్‌స్టార్ అవుతానని భ్రమల్లో బతికే ఒక యాక్టర్ చుట్టూ తిరిగే కథాంశంతో తెరకెక్కుతోంది 'భాయ్ తేరా స్టార్ హై'. కానీ అతడు మాత్రం ఓ బ్యాడ్ నటుడిగా ఉండిపోతాడు. సంజయ్ కపూర్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. వచ్చే వారం ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ది ప్యారడైస్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటం.. అది కూడా నానితో ఫైట్ చేయబోతుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

## 'ఆదర్శ కుటుంబం'లో పోలీస్‌గా నారా రోహిత్..

**బర్త్‌డే సందర్భంగా పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్ విడుదల**





టాలీవుడ్‌లో మోస్ట్ లవబుల్ హీరోగా గుర్తింపు పొందిన విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో, శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం'. పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు (జూలై 25) నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో రోహిత్ ఎంతో స్టైలిష్, డైనమిక్ లుక్‌లో కనిపిస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పోస్టర్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించిన తెలంగాణ పోలీస్ బోర్డు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌తో నారా రోహిత్ ఈ సినిమాలో పోలీస్ అధికారిగా నటిస్తున్న విషయం దాదాపు ఖరారైంది. ఆయన పాత్ర సాధారణ పోలీస్ పాత్ర కాకుండా, మాస్ అప్పీల్‌తో పాటు కథను కీలక మలుపు తిప్పే శక్తివంతమైన అధికారిగా ఉండబోతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చాలా కాలం తర్వాత రోహిత్ మరోసారి యూనిఫామ్‌లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఇప్పటికే వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, వినోదం, యాక్షన్ అంశాలను సమపాళ్లలో మేళవిస్తూ త్రివిక్రమ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. వెంకటేష్ తనదైన కామెడీ టైమింగ్, ఎమోషనల్ పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను అలరించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై భారీ అంచనాలు ఉన్నాయి. అత్యున్నత నిర్మాణ విలువలతో హారికా అండ్ హాసిని క్రియేషన్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి 'ఆదర్శ కుటుంబం' చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌తో పాటు నారా రోహిత్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్ర కూడా ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## కొత్త కాంబినేషన్?



ఓ వైపు కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్‌గా, మరోవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు రష్మిక మందన్నా. మరోవైపు ఇటు సినిమాలు అటు ఓటీటీ ప్రాజెక్ట్స్‌తో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకులు రాజ్ నిడిమోరు (రాజ్), కృష్ణ దాసరి (డీకే). వీరిద్దరూ తాజాగా రష్మిక కోసం ఓ పవర్‌ఫుల్ కథని సిద్ధం చేస్తున్నారట. కాగా ఇటీవలే రాజ్ నిడిమోరు అందించిన కథతో సమంత లీడ్ రోల్‌లో రూపొందిన 'మా ఇంటి బంగారం' సినిమా సూపర్ హిట్ కావడంతో పాటు రూ. 100 కోట్లు వసూళ్లు సాధించిన సంగతి తెలిసిందే. అందం, అభినయంతో పాన్ ఇండియా స్థాయిలో తనకంటూ అభిమానులను సం పాదించుకున్న రష్మికతో ఇప్పుడు ఓ సినిమా ప్లాన్ చేస్తున్నారట రాజ్ అండ్ డీకే. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన కథా చర్చలు ఆరంభంలో ఉన్నాయని సమాచారం. రష్మిక ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకుని పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసిన తర్వాత ఆమెను కలిసి వినిపించనున్నారట రాజ్--డీకే. మరి... వార్తల్లో ఉన్నట్లు ఈ కొత్త కాంబినేషన్ కుదురుతుందా? అనేది వేచి చూడాల్సిందే.

## 'రామాయణ'కు రికార్డు స్థాయి ప్రమోషన్స్? ప్రచారానికే రూ.375 కోట్ల ఖర్చు చేస్తున్నారా..!



భారతీయ సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న మైథలాజికల్ చిత్రం రామాయణ'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ రూపొందిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దాదాపు రూ. 4,000 కోట్ల వ్యయంతో రూపొందుతున్న ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. మొదటి భాగాన్ని ఈ ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేయాలని, రెండో భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్స్‌కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అధికారిక ట్రైలర్ జూలై 24న విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, అది అనూహ్యంగా వాయిదా పడింది. ఈ నిర్ణయం వెనుక హాలీవుడ్ దిగ్గజ సంస్థ సోనీ పిక్చర్స్ ప్రపంచవ్యాప్త పంపిణీ హక్కులను దక్కించుకోవడమే ప్రధాన కారణమని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని హాలీవుడ్ స్థాయిలో గ్రాండ్ మార్కెటింగ్ క్యాంపెయిన్ రూపొందిస్తున్న నేపథ్యంలో, కొత్త ప్రమోషనల్ ప్లాన్‌కు అనుగుణంగా ట్రైలర్ విడుదల తేదీని మార్చినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమాచారం ప్రకారం, విదేశీ మార్కెటింగ్ కోసం సోనీ పిక్చర్స్ దాదాపు రూ. 235 కోట్లు, భారతీయ నిర్మాతలు మరో రూ. 140 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా ప్రచారం, గ్లోబల్ మార్కెటింగ్ కోసం సుమారు రూ. 375 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమాచారం అధికారికంగా ధృవీకరించబడనప్పటికీ, ఒకవేళ ఇదే నిజమైతే భారతీయ సినిమా చరిత్రలో ప్రమోషన్స్ కోసం ఇంత భారీ మొత్తం కేటాయించిన తొలి చిత్రంగా 'రామాయణ' రికార్డు సృష్టించే అవకాశం ఉంది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేతలు హాన్స్ జిమ్మర్, ఏ.ఆర్. రెహమాన్ కలిసి సంగీతం అందిస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. అత్యాధునిక ఐమాక్స్ ఫార్మాట్, ప్రపంచ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్, భారీ ప్రొడక్షన్ డిజైన్‌తో ఈ చిత్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందిస్తున్నారు..



## నాపై ఒత్తిడి ఉండటం మంచిదే!: జై కృష్ణ

"నేను ఫ్యాన్స్‌కి ఇంకా ఏమీ ఇవ్వలేదు. అయినప్పటికీ వాళ్లు నాపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. నేనీ సినిమా చేస్తున్నానని తెలియక ముందు నుంచే ఘట్టమనేని అభిమానులు నన్ను స పోర్ట్ చేశారు. అందుకే నటుడిగా వాళ్ల నమ్మకాన్ని నిలబెట్టాలి... నటుడిగా నన్ను నేను నిరూపించుకోవాలి. మంచి కథలు, మంచి పాత్రలు చేయాలనే ఆలోచన నాకు మొదట్నుంచే ఉంది. ఈ విషయంలో నాపై ఒత్తిడి ఉండటం మంచిదే. అది నన్ను మంచి కథల వైపు తీసుకువెళ్తుంది" అని జై కృష్ణ అన్నారు. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరుడు రమేష్‌బాబు కుమారుడు జై కృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'శ్రీనివాస మంగాపురం'. రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా పరిచయం అవుతున్న ఈ సినిమాకు అజయ్ భూపతి దర్శకత్వం వహిం చారు. అశ్వినీదత్ సమర్పణలో పి. కిరణ్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో జై కృష్ణ చెప్పిన సంగతులు...

**నా 16 ఏళ్ల వయసులో యాక్టర్ కావాలని నిర్ణయించుకున్నాను.**

ఆ తర్వాత శిక్షణ తీసుకోవడం ప్రారంభించాను. రెండేళ్లు ముంబై, తర్వాత పాండిచ్చేరి, నెక్స్ న్యూయార్క్ వెళ్లి యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నాను. ఆ తర్వాత ఇండియా వచ్చి కథలు వినడం ప్రారంభించాను. కొన్ని కథలు విన్న తర్వాత, నిర్మాత పి. కిరణ్‌గారి ద్వారా దర్శకుడు అజయ్ భూపతిగారిని కలిశాను. అజయ్‌గారు చెప్పి కథ నచ్చడంతో, 'శ్రీనివాస మంగాపురం' సినిమా చేశాను. మంచి క్యారెక్టరైజేషన్, మంచి ఎమోషన్‌తో కూడిన కథతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకున్నాను. నేను అనుకున్న అంశాలు ఈ కథలో కుదిరాయి. ఈ చిత్రం కోసం అజయ్‌గారు 3 నెలలు వర్క్‌షాప్ చేయించారు. లుక్ టెస్ట్, స్క్రీన్ టెస్ట్, డైలాగ్స్... ఇవన్నీ ముందుగానే ప్రిపేర్ అయ్యాం.

ఇందులో నేను శ్రీను అనే రోల్ చేశాను. శ్రీనుకి కాస్త అల్లరితనం ఉంటుంది. కానీ తనకేం కావాలో తనకి స్పష్టంగా తెలుసు. తను మంగను (రాషా తడానీ) ప్రేమిస్తాడు. ఆ తర్వాత కథ ఎలా సాగుతుంది? అన్నదే మిగిలిన సినిమా కథాంశం. ఇది రెగ్యులర్ లవ్‌స్టోరీ సినిమా కాదు. ఈ చిత్రంలో బలమైన భావోద్వేగాలు ఉన్నాయి. ట్విస్ట్‌లు కొత్తగా ఉంటాయి. అజయ్‌గారు క్లారిటీ ఉన్న దర్శకుడు. అశ్వినీదత్‌గారితో నాకు మంచి అనుబంధం ఉంది. వైజయంతి మూవీస్‌లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో లాంచ్ కావడం హ్యాపీగా ఉంది. బాబాయ్ (మహేశ్‌బాబు) తొలి సినిమా కూడా ఈ బ్యానర్‌లోనే రూపొందింది. నాకు ఫ్యామిలీ స పోర్ట్ ఉంది. నా ప్రతి అడుగులో బంగారు తాతయ్య (కృష్ణ సోదరుడు--నిర్మాత ఆదిశేషగిరి రావు) ?ర పోత్సాహం ఉంది. నేను సినిమాల్లోకి రావాలని, మంచి నటుడిగా ఎదగాలని మా తాతయ్య (కృష్ణ)గారు కోరుకున్నారు. మా నాన్నగారు ఉన్నప్పుడు సినిమాల గురించి చర్చించుకునేవాళ్లం. నేను యాక్టర్ కావాలనుకున్న తర్వాత బాబాయ్ సలహాలు, సూచనలు ఇచ్చారు. దర్శకుడు విజన్‌కు తగ్గట్లు యాక్ట్ చేయాలని చె??పారు. అలాగే 'శ్రీనివాస మంగాపురం' చూసి, హ్యాపీ ఫీలయ్యారు. ఈ సినిమా ఆయనకు నచ్చింది. యాక్షన్ సీక్వెన్స్‌లు, సాంగ్స్ చాలా నచ్చాయని చె??పారు. స్క్రీన్‌పై డిఫరెంట్‌గా కనిపిస్తున్నావని, క్యారెక్టర్‌లోకి పూర్తిగా వెళ్లి పోయావని చెపారు. నా చిన్నతనంలో నేను సినిమా వాతావరణానికి దూరంగా ఉండి చదువుకునేవాడిని. మొదటిసారి 'నిజం' సినిమా షూటింగ్‌కు వెళ్లాను. ఇందులో చైల్డ్ క్యారెక్టర్ చేశాను. ఆ తర్వాత 'అర్జున్' షూటింగ్‌కు వెళ్లాను. ఈ చిత్రానికి మా నాన్నగారు నిర్మాత. 'గుంటూరు కారం' షూటింగ్‌కు వెళ్లాను. ఒక యాక్టర్‌గా నాకు విభిన్న జానర్స్‌లో సినిమాలు చేయాలని ఉంది. కానీ యాక్షన్ సినిమాలు చేయడం ఎక్కువ ఇష్టం. నేను యాక్టర్‌ని కావాలనుకున్నప్పుడే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నాను.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,